

జన కేతనం

ఐటీ... నో ప్రయారిటీ...!!

- ప్రముఖ కంపెనీలన్నీ పరార్
- చెప్పిందేదీ చేయలేదు... అదే జగన్ మార్క్!!

ఏయూకు రాజకీయ చెద!

- 8లో

ఫ్యాన్‌కు ఎదురుగాలి





నగరవాసుల్లో పెల్లుబుకుతున్న అసంతృప్తి

'వైసీపీ పాలనలో ధరలు ఆకాశాన్ని అంటాయి. సాధారణ, మధ్య తరగతి ప్రజలు బతకడమే కష్టంగా మారింది. కరెంట్, బస్ చార్జీలు, నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో మాపై నెలకు రూ.6 వేలకుపైగా అదనపు భారం పడింది.'

- ఆర్.శ్యామల, గృహిణి, పిఠాపురం కాలనీ

"నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. నాకు తెలిసి ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయకుండా ఐదేళ్లు పూర్తిచేసిన ఘనత వైసీపీ సర్కారుకే దక్కుతుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు జగన్‌కు తగలకపోదు. నిరుద్యోగులు దెబ్బ ఎలా ఉంటుందో జగన్ ఈ ఎన్నికల్లో చూస్తారు."

- టి.సూర్యచంద్ర, నిరుద్యోగి, మద్దిలపాలెం

"జగన్‌కు ఉన్న అనుభవ రాహిత్యం ఐదేళ్లలో స్పష్టంగా కనిపించింది. ముందు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో లోపాలుంటే వాటిని సరిచేసి పాలన సాగించాలి. అంతేకానీ, ఆ నిర్ణయాలను ఐదేళ్లపాటు తప్పుబడుతూ ముందుకువెళ్లడం వల్ల ఫలితం ఉండదు. జగన్ విషయంలో ఇదే జరిగింది. చంద్రబాబు నిర్ణయాలను ఇప్పటికీ తప్పుబట్టడం వల్ల ఫలితం ఉండదు. జగన్ చేసిన కొన్ని పనులు బాగానే ఉన్నప్పటికీ... ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా చేశారు. బటన్ నొక్కుడు పథకాలతో ఎమ్మెల్యేలు, ఎంపీలను డమ్మీ చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు లాంటి అనుభవం ఉన్న నాయకుడు కావాలి. కేంద్రంలో మరోమారు నరేంద్రమోదీ రావాలి"

- ఎం.సూర్యనారాయణస్వామి, సీనియర్ సిటిజన్, ఎంవీపీ కాలనీ

- ఐదేళ్లుగా పనులు లేక అల్లాడిపోయామని భవన నిర్మాణ కార్మికుల ఆవేదన
- జగన్ కనీసం సాయం చేయలేదంటూ ఆగ్రహం
- నగరాన్ని ఐదేళ్ల నుంచి పట్టించుకోకుండా చివరిలో హడావిడిగా బస్టాపులు నిర్మించారన్న ఒక రిటైర్డు సివిల్ ఇంజనీర్
- వాటిల్లోనూ నాణ్యత లేదని పెదవివిరుపు
- ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టడమేమిటని ప్రశ్నించిన ఓ కాంట్రాక్టర్
- పాలనా రాజధాని చేస్తానన్న జగన్... నగరానికి తెచ్చిన ఒక్క ప్రాజెక్టు పేరు చెప్పాలన్న ఐటీ ఉద్యోగి
- తమకు ఇచ్చిన దానికంటే తీసుకున్నదే ఎక్కువన్న ఆటో డ్రైవర్
- నిత్యావసర ధరల పెరుగుదలపై మహిళల ఆందోళన
- వేతనంలో పది శాతం బస్ చార్జీలకే పోతోందని మరో యువతి ఆవేదన
- జగన్ సర్కారు చేసినంత అన్యాయం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్న ఓ నిరుద్యోగి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పోలింగ్‌కు మరికొద్ది గంటలు సమయం మాత్రమే ఉంది. ఈ తరుణంలో నగర ప్రజల నాడి ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నాన్ని 'ఆంధ్రజ్యోతి' చేసింది. నగరంలో అనేక ప్రాంతాలను సందర్శించింది. అయితే అధికార పార్టీపై అనేక వర్గాల్లో తీవ్రమైన వ్యతిరేకత సుస్పష్టంగా కనిపించింది. అధికార పార్టీపై ప్రజల్లో ఈ స్థాయి వ్యతిరేకతను చూడడం ఇదే తొలిసారి అని ఏయూలో పనిచేసిన ఓ రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ పేర్కొనడం గమనార్హం.

అన్ని వర్గాల్లోనూ వ్యతిరేకత

గడిచిన ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలిచిన వారిలో భవన నిర్మాణ కార్మికులు ముందున్నారు. అటువంటివారు ఇప్పుడు పూర్తి వ్యతిరేకంగా మారిపోయారు. గడిచిన ఐదేళ్లలో తమకు రూపాయి సాయం చేయలేదని, పై పెచ్చు తమకు చెందిన వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లించాడంటూ తాపీమేస్త్రీగా పనిచేస్తున్న రామకృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. ఇసుక కొరతతో పనులు దొరకని పరిస్థితిలో కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారిందని రోజువారీ కూలీగా వెళుతున్న లక్ష్మి వాపోయింది. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే తమకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయన్న భావనను వెంకోజీపాలెంలో ఉంటున్న రాడ్ బెండర్ శివయ్య వ్యక్తం చేశాడు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో విశాఖ నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని మరికొందరు ఆరోపించారు. ఐదేళ్లలో విశాఖను పట్టించుకోకుండా... ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న సమయంలో సిటీలో హడావిడిగా పనులు చేశారని, వీటిలో నాణ్యత లోపించిందని ఒక రిటైర్డ్ సివిల్ ఇంజనీర్ పేర్కొన్నారు. నగర పరిధిలో ఏర్పాటు చేసిన అనేక బస్టాపుల్లో ఈ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విశాఖలోని ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టిందని, ఇది అత్యంత దారుణమని రాజేశ్వరరావు అనే కాంట్రాక్టర్ వాపోయారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కాపలాదారుగా ఉండాలని, అటువంటిది వారే ఆస్తులను

... మిగతా 6వ పేజీలో

పంపకాలు ముమ్మరం

ఓట్ల కోసం కోట్లు

- నగరంలోని ఒక నియోజకవర్గంలో రూ.2,500 చొప్పున పంచిన వైసీపీ అభ్యర్థి
- మిగిలిన నియోజక వర్గాల్లో రూ.1,500, రూ.2,000
- డ్వాక్రా గ్రూపులకు అదనంగా మరికొంత..
- రూ.1,000 నుంచి రూ.1,500 పంచుతున్న కూటమి అభ్యర్థులు
- జిల్లాలో సుమారు రూ.200 కోట్ల నగదు పంపిణీ
- పంపిణీలో కింది స్థాయి నాయకుల చేతివాటం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ఆరు గంటలతో ముగిసింది. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచే పోలింగ్ మొదలు కానుంది. ఇప్పటివరకూ అభ్యర్థులు తమ ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఇప్పుడు డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. పోలింగ్‌కు ముందు రోజు పంచితే ఎన్నికల సంఘం నిఘా ఎక్కువగా ఉంటుందని నాలుగు రోజుల ముందు నుంచే డబ్బులు అందించే కార్యక్రమం చేపట్టారు. వార్డు కార్పొరేటర్లు, పార్టీ వార్డు అధ్యక్షులు, వలంటీర్ల నేతృత్వంలో అధికార పార్టీ వైసీపీ సొమ్ములు పంపిణీ చేసింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థులు కూడా వారికి నమ్మకమైన నాయకులతో ఇంటింటికీ డబ్బులు అందిస్తున్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఒక్కొక్కరికి రూ.15 కోట్లు చొప్పున వైసీపీ అధిష్ఠానం ఫండింగ్ అందజేసింది. ఖర్చుకు ఈ మొత్తం సరిపోక కొందరు ఇంకో రూ.10 కోట్లు చేతి సొమ్ము పెట్టుకుంటున్నారు.

నగరంలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ఒకరు తాను తప్పకుండా గెలుస్తానని, ఇంతవరకూ తనకు ఏ రంగంలోను ఓటమి అనేది తెలియదని చెబుతూ రూ.100 కోట్లు ఖర్చు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అందులో రూ.10 లక్షలు మిగిలినా కార్యకర్తలకు పంచేస్తానని, ఇంటికి తీసుకువెళ్లేది లేదని చెప్పారు. ఇప్పుడు ఆయన ఓటుకు



రూ.2,500 చొప్పున పంచిపెట్టారు. ఇది కాకుండా డ్వాక్రా సంఘాలకు గ్రూపునకు రూ.20 వేలు చొప్పున ఇచ్చారు. ఒక గ్రూపులో పది మంది సభ్యులు ఉంటారు. ఒక్కొక్కరికి రూ.2 వేలు అందింది. ఇదే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

... మిగతా 6వ పేజీలో



ముగిసిన ప్రచారం

శనివారం సాయంత్రం ప్రచారం ముగియడంతో మైకులు తీసేస్తున్న కార్యకర్తలు

ఎన్నికలకు సర్వం సిద్ధం

- రేపు ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్
- జిల్లాలో 20,12,373 ఓటర్లు
- 1991 పోలింగ్ కేంద్రాలు
- పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు నిషేధం
- ప్రతి బూత్‌లో మూడు క్యూలైన్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్ అయ్యన్నార్

విశాఖపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టరు ఎ.మల్లికార్జున తెలిపారు. మొత్తం 20,12,373 మంది ఓటర్ల కోసం 1,991 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ 13వ తేదీ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుందన్నారు. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ కేంద్రాల్లోకి వచ్చిన ఓటర్లంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 11 రకాల కనీస వసతులు కల్పించామని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించామన్నారు. ఎన్నికల నిర్వహణకు 13,069 మంది సిబ్బందిని నియమించామన్నారు. అందులో 2,183 మంది పీవోలు, 2,192 మంది ఏపీవోలు, 8,694 ఓపీవోలు ఉన్నారని తెలిపారు.

పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 22 ఏఆర్వోలు, 21 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. జిల్లాలో 152 సెక్టార్లు, 207 రూట్లు ఉన్నాయని, వీరి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ తరలిస్తామన్నారు. విశాఖ పార్లమెంటు ఎన్నికల బరిలో 33 మంది ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు, విశాఖ దక్షిణలో రెండు బ్యాలెట్ యూనిట్లు, మిగిలిన అసెంబ్లీ స్థానాల్లో ఒక్కొక్క బ్యాలెట్ యూనిట్ ఉంటాయన్నారు. ఇందుకోసం మొత్తం 9,627 బ్యాలెట్ యూనిట్లు (ఈవీఎంలు), 4,681 కంట్రోల్ యూనిట్లు, 5,040 వీవీ

... మిగతా 6వ పేజీలో



ఓటు వేసేందుకు పయనమవుతున్న వారితో రైల్వే స్టేషన్‌లో రద్దీ

ఓటర్లలో చైతన్యం

- విదేశాల నుంచి సైతం రాక
- నగరంలో ఉంటున్నవారు స్వస్థలాలకు పయనం
- రైళ్లు, బస్సులు రద్దీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఓటు అంటే చూపుడు వేలిపై సిరా మార్కు కాదు. ఐదేళ్ల భవిష్యత్తును, ఓ తరం తలరాతను మార్చే ఆయుధం. ఒక్క అవకాశం ఇవ్వండి...అంటూ చేసిన అభ్యర్థనను మన్నించినందుకు జీవితాంతం బాధపడే అనుభవాలను ఇచ్చిన నాయకులున్న రాష్ట్రం మనది. అటువంటి వారి నుంచి మనల్ని మనం రక్షించుకోవడమే కాకుండా భావి తరాలకు చక్కటి భవిష్యత్తును అందించే నాయకులను ఎన్నుకునే తరుణమిది. దానికి ఓటే కీలక ఆయుధం. దానిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి. అందుకే ప్రభుత్వం కూడా ఆ రోజున సెలవు ప్రకటించింది. ఇంట్లో కూర్చొని టీవీలు చూడడానికి

... మిగతా 6వ పేజీలో

ఓటు వేసేందుకు బ్రెజిల్ నుంచి రాక



జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న వాత్సాయ చైతన్య వర్మ ఉద్యోగ రీత్యా బ్రెజిల్‌లో ఉంటున్నారు. మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో ఓటు వేయడానికి ముందుగానే సెలవు ప్లాన్ చేసుకుని శనివారం ఉదయం విశాఖపట్నం వచ్చారు.



మందు కోసం బారులు!

అల్లిపురం సమీపంలో మద్యం షాపు వద్ద రద్దీ

విశాఖపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో రెండు రోజుల పాటు మద్యం అమ్మకాలు నిలిపివేయనుండడంతో శనివారం నగరంలో ఆ దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. ముందుజాగ్రత్తగా ఆదివారం, సోమవారం నాటి కోసం మద్యం సిద్ధం చేసుకునే క్రమంలో దుకాణాల వద్ద బారులుతీరారు. కాగా, పోలింగ్‌కు 36 గంటల ముందు విక్రయాలు నిలిపివేయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లాలోని మద్యం దుకాణాలు, బార్లను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. తిరిగి సోమవారం సాయంత్రం ఐదు గంటలకు దుకాణాలు, బార్లు తెరుచుకుంటాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.సుధీర్ తెలిపారు.



శాంతిపురం ప్రచారంలో విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక

విష్ణుకుమార్‌రాజును గెలిపించాలి

» బీజేపీ నేతల విస్తృత ప్రచారం

సీతమ్మధార, మే 11: ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజును గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్, విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపికలు అభ్యర్థించారు. సీతంపేట శాంతిపురం ప్రాంతంలో శ్యామలా దీపిక ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానికులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజును గెలిపిస్తే పేదలకు అండగా, అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీ రాక్షస ప్రభుత్వం పోవాలన్నారు. ప్రధానమంత్రిగా మోదీని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను ఆశయ సాధనకు మద్దతుగా నిలవాలన్నారు. కప్పరాడలో బీజేపీ నాయకులు సునిల్ అగర్వాల్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు విష్ణుకుమార్ రాజును గెలిపించుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు.



ప్రచారంలో బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్



ప్రచారంలో వంశీకృష్ణ, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



బైక్ ర్యాలీలో కూటమి శ్రేణులు

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

» దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, మే 11: ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఎన్నికల ప్రచారంలో భాగంగా మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. డాబాగార్డెన్స్ ఎల్‌ఐసీ దరి అంబేడ్కర్ విగ్రహం కూడలి నుంచి ఈ ర్యాలీ ప్రారంభమైంది. జగదాంబ, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం మీదుగా తిరిగి అంబేడ్కర్ సర్కిల్‌కు చేరుకుంది. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. జనసేన, తెలుగుదేశం, బీజేపీ జెండాలతో రహదారులు కళకళలాడాయి. జై...జనసేన...జై టీడీపీ...జై బీజేపీ అంటూ ముందుకు కదిలారు.కూటమి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి అంటూ..బైక్ ర్యాలీలోని పాల్గొన్న ప్రజలు నినాదాలు చేశారు.ప్రచార వాహనంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు అభివాదం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలపించాలని ప్రజలను కోరారు. టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జగదాంబ కూడలి: దక్షిణ నియోజవర్గంలో కూటమి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ విజయవంతమైంది. ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజైన శనివారం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్, టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ నేతృత్వంలో జనసేన, టీజేపీపార్టీ శ్రేణులు, యువకులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జగదాంబ జంక్షన్, పూర్ణామార్కెట్ మీదుగా సాగింది. ప్రజలనుంచి స్పందన లభించింది. బైబై వైసీపీ అంటూ కూటమి శ్రేణులు నినాదాలు చేశారు.



ర్యాలీలో కేకే రాజు



ఏకలవ్యకాలనీలో నమూనా బ్యాలెట్‌తో వివరిస్తున్న దృశ్యం

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయాలి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

అక్కయ్యపాలెం, మే 11 : గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటు వేయాలని ప్రజలకు ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు అభ్యర్థించారు. కేకే రాజు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ, రోడ్డు షో జరిగింది. ఈ ర్యాలీ ఉత్తరం వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై బీఆర్‌టీసీ రోడ్డు, సీతమ్మధార, సత్యం జంక్షన్, గురుద్వారా తదితర ప్రాంతాల మీదుగాసాగి ఇనార్బిట్ మాల్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, వీకేపీసీపీఐ ఆర్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

కంచరపాలెం: గాంధీనగర్‌లో కేకే రాజు ప్రచారం చేశారు. కూటమి నేతల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్పొరేటర్ శశికళ, కె.పి.రత్నాకర్ త పాల్గొన్నారు.

మాధవధార: 51వవార్డు ఏకలవ్య కాలనీలో శనివారం కేకే రాజు ఈవీఎం నమూనాతో ఓటర్లకు అవగాహన కల్పించారు.నిరక్షరాస్యులకు తన ఫ్యాన్ గుర్తు చూపి ఓటు వేసే ప్రక్రియను చేసి చూపించారు. జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, 51వ వార్డు కార్పొరేటరు ఆర్.వెంకటరమణ, నాయకులు ఉన్నారు.

ధర్మానికి... అధర్మానికి జరిగే యుద్ధం ఇది: కేకేరాజు

సీతమ్మధార: ప్రస్తుత ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి నాయకులకు ఓటమి భయం వెంటాడుతుందని, అందుకే అనైతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో ఓ జాతీయ పార్టీకి సంబంధించి ఎమ్మెల్యేగా, ఫ్లోర్‌లీడర్‌గా పని చేసిన విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర అభివృద్ధికి వెలగబెట్టింది ఏ ముందని ప్రశ్నించారు. 24, 25వ వార్డుల్లో కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కేకే రాజు చేపట్టిన ర్యాలీకి స్వాగతం పలికారు.

'ప్రజల ఆస్తుల తాకట్టుకే ల్యాండ్ టైటిలింగ్'



లీగల్ సెల్ నాయకుల నిరసన

మహరాణిపేట, మే 11: దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి జగన్ ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అవ ఎలు చే సిన ట్లు కూటమి పార్టీల లీగల్ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం మాట్లాడారు. జగన్ ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టేశారని, రానున్న రోజుల్లో ప్రజల ఆస్తులను లాక్కోవాలనే దురుద్దేశంతోనే ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. భూ సమస్యలపై న్యాయస్థానాలకు వెళ్లేందుకు వీలులేకుండా ఈ చట్టంలో పొందుపరచడం దారుణమన్నారు. సమావేశంలో లీగల్ సెల్ నాయకులు బి. రాజశేఖర్, పి. గిరిధర్, పృథ్వీరాజ్, పట్టాభిరామ్. శ్రీనివాస్, రేవతి, బాలకృష్ణ తదితరులతోపాటు పలువురు న్యాయ వాదులు పాల్గొన్నారు.

వైసీపీని తరిమికొట్టాలి: దళిత సంఘాల నేతలు

వైసీపీ ప్రభుత్వం ఎస్సీలపై కక్ష కట్టినట్టు వ్యవహరిస్తోందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాలమహానాడు నేతలు ఆరోపించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. బెస్ట్‌అవైలబుల్ స్కూల్స్‌ను ఎత్తేశారన్నారు. దళిత డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టి ఆయన మృతికి కారణమయ్యారన్నారు. ఐదేళ్లుగా ఎస్సీలను మోసగించిన వైసీపీనితరిమి కొట్టాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దు

» 'ఉత్తరం' జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనారాయణ



ప్రచారం చేస్తున్న లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 11: డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దని జై భారత్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. నక్కవానిపాలెం ప్రాంతంలో పర్యటించారు. ముందుగా అక్కడి ఉమానీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుని ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం, ప్రజలజీవితాల్లో వెలుగు నింపాలని ఉద్దేశంతో తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు. బిజినెస్‌మేన్‌లకు ఓటువేస్తే వారు మీ జీవితాలను తాకట్టుపెడతారన్నారు.

పట్టుబడిన రూ.7 కోట్లు ఎవరివో..?

ఉత్తర నియోజకవర్గంలో రూ.7 కోట్లు పట్టుబడినట్లు ప్రచారం జరుగుతోందని, ఆ డబ్బు ఎవరిదని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. కొందరు రూ. 11 కోట్లు అని ప్రచారం సాగిస్తున్నారన్నారు. ఆ డబ్బు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థికి చెందినందున ధనబలంతో మీడియాలో రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారేమోనని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధంగా డబ్బు, మద్యంతో ప్రజలను మభ్యపెట్టడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సిద్ధం: సీపీ

విశాఖపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్టు నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. బందోబస్తు విధులపై అధికారులు, సిబ్బందికి శనివారం ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నగరవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కుని వినియోగించుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలోని రౌడీషీటర్లు 5,216 మందిని బైండోవర్ చేశామన్నారు.

ఓటర్లలో చైతన్యం

... 5వ పేజీ తరువాయి

కాదీ సెలవు. నిర్లక్ష్యం వహించకుండా, నేను ఒక్కడినే వేయకపోతే ఏమవుతుంది?...అనే ఆలోచన చేయకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో, జిల్లాల్లో ఉన్న వారు సైతం ఈ ఓటు హక్కును వినియోగించుకోవడానికి, సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి స్వస్థలాలకు వస్తున్నారు. వెళుతున్నారు. ఉపాధి కోసం విశాఖపట్నం వలస వచ్చిన వారు లక్షల్లోనే ఉన్నారు. వారిలో చాలామందికి స్వగ్రామాల్లోనే ఓటు హక్కు ఉంది. అటువంటి వారంతా శనివారమే ఊళ్లకు పయనమయ్యారు. కొందరు రైళ్లలో, మరికొందరు బస్సుల్లో, కార్లలో వెళ్లారు. సోమవారంఉదయం పోలింగ్ కావడంతోఆదివారం వెళ్లేందుకు కొందరు ఏర్పాట్లు చేసుకున్నారు.

కూటమిని గెలిపించేందుకు చెన్నై నుంచి రాక



కూర్మన్నపాలేనికి చెందిన కె.శ్రీనివాసరావు చెన్నైలో ఉద్యోగం చేస్తున్నారు. భార్య తేజస్వినితో కలిసి ఓటు వేయడానికి ఇక్కడికి వచ్చారు. వైజాగ్ అభివృద్ధి కావాలన్నా,యువతకు రాష్ట్రంలో ఉద్యోగం కావాలన్నా విధిగా కూటమి అభ్యర్థులు గెలవాలని, అందుకే ఖర్చుకు వెనకాడకుండా వచ్చానని తెలిపారు.

ఓట్ల కోసం కోట్లు

... 5వ పేజీ తరువాయి

ఓటుకు రూ.1,500 చొప్పున పంచారు. డబ్బులు తక్కువ ఇచ్చినా తనకే ఓట్లు వేస్తారని ఆయన విశ్వసిస్తున్నారు.

నగరంలోని మరో నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి రూ.50 కోట్లు బడ్జెట్ పెట్టుకున్నారు. ఏడాది నుంచే వివిధ రూపాల్లో నియోజకవర్గ ప్రజలకు తాయిలాలు అందించారు. విరాళాలు, బహుమతులు, ఆర్థిక సాయం, క్రీడా సామగ్రి ఇలా ఖర్చు చేశారు. ఇప్పుడు ఓటుకు రూ.1,500 పంచుతున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా ఉన్న సీనియర్ నాయకుడు ఓటుకు వేయి రూపాయలు ఇస్తున్నారు. దాంతో పాటు డ్వాక్రా గ్రూపునకు అదనంగా రూ.5 వేల నగదు, ప్రెసిడెంట్, సెక్రటరీలకు రెండు వెండి ప్లేట్లు అందించారు.భీమిలి నియోజకవర్గంలో కూడా నువ్వా?, నేనా? అన్నట్టు పోటీ జరుగుతోంది. ఇక్కడ ఇద్దరూ మిత్రులే. ఎంత ఖర్చు అయినా వెనుకాడరాదని నిశ్చయించుకున్నారు. అయితే ఓటర్లకు చెరో వేయి రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఒకరైతే యువతకు క్రికెట్ కిట్లు అవీ అందించారు. జాతీయ రహదారిని ఆనుకుని, నగరంలో అత్యంత ఎత్తైన భవనం ఉన్న నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇద్దరూ చెరో వేయి రూపాయలు పంచుతున్నారు. ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి కొన్ని ఏరియాల్లో ఓటుకు రూ.1,500 కూడా ఇస్తున్నారు. ఈ పంపిణీల కోసం తెప్పించిన డబ్బులు ఐటీ అధికారులు పట్టుకున్నా ఓ మిత్రుడి సాయంతో గండం నుంచి గట్టెక్కి అందులో అధిక మొత్తం వెనక్కి తెచ్చుకున్నారంటున్నారు.ఓల్డ్‌టౌన్‌గా గుర్తింపు పొందిన నియోజక వర్గంలో అధికార పార్టీ, కూటమి అభ్యర్థులు ఇద్దరూ ఓటుకు వేయి రూపాయల చొప్పున పంచుతున్నారు. ఓట్లు రావని అనుమానంగా ఉన్న ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థి రూ.1,500 పంచుతున్నారు. ఇవి కాకుండా డ్వాక్రా గ్రూపులను ఇంటికి పిలిపించుకొని రూ.20 వేలు చేతిలో పెట్టి, దేవుడి పటంపై ప్రమాణం చేయించుకుంటున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇద్దరూ చెరో వేయి రూపాయలు ఇస్తున్నారు. పెందుర్తిలో కూడా ఓటుకు వేయి రూపాయలే అందిస్తున్నారు.

20 లక్షల మందికి వేయి చొప్పున రూ.200 కోట్లు

పెందుర్తిని కలుపుకొని (విశాఖ పార్లమెంటు పరిధిలోని ఎస్.కోటను మినహాయించి) విశాఖ జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 20,12,373. సగటున ఒక్కో నియోజకవర్గంలో రూ.30 కోట్ల వరకూ పార్టీలు పంచాయని అనుకున్నా సుమారు రూ.180 కోట్ల నుంచి రూ.200 కోట్ల నగదు ఈ నాలుగు రోజుల్లో చేతులు మారింది. ఎన్నికల సంఘం నిఘా ఉన్నా సరే ప్రతి ఇంటికి డబ్బు చేరింది.

వార్డు నాయకుల నొక్కుళ్లు

ప్రతి నియోజకవర్గంలోను అభ్యర్థులు పంపిణీకి ఇచ్చిన మొత్తంలో కింది స్థాయి నాయకులు 20 శాతం సొమ్మును నొక్కేశారు. చేతికి ఇచ్చిన జాబితాలో కొందరికే డబ్బులు ఇచ్చి, అందరికీ ఇచ్చినట్టు టిక్ మార్కు పెట్టేసుకున్నారు. అపార్టుమెంట్లకు ఈసారి డబ్బులు పంపిణీ చేయలేదు. అయినా పంపిణీ చేసినట్టు అభ్యర్థులకు చూపించేశారు. ఇక వీధుల్లో కొందరు పార్టీ అభిమానులు ఉంటారు. వారు ఏ పార్టీ అనేది బహిరంగ రహస్యమే. అలాంటి కుటుంబాలకు ఎదుటి పక్షం నాయకులు డబ్బులు ఇవ్వడం లేదు. దాంతో అక్కడక్కడా చిన్నపాటి ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. డబ్బులు అందని వారు నేరుగా అభ్యర్థి కార్యాలయానికే వెళ్లి ఫిర్యాదు చేస్తున్న ఘటనలు కూడా ఉన్నాయి.

ఫ్యాన్‌కు ఎదురుగాలి

... 5వ పేజీ తరువాయి

తనఖా పెట్టడమేమిటని విమర్శించారు. విశాఖను పాలనా రాజధానిగా చేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి...గడిచిన ఐదేళ్లలో నగరానికి తెచ్చిన కీలక ప్రాజెక్టులు గురించి చెప్పాలని ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్న జశ్వంత్ డిమాండ్ చేశారు. ఐటీ పరిశ్రమ విశాఖలో పూర్తిగా డీలా పడిందని, దీనివల్ల ఉద్యోగాలకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గడిచిన ఐదేళ్లలో రోడ్లను కనీసం పట్టించుకోలేదని, దీనివల్ల వాహనాలు పూర్తిగా పాడయ్యాయని ఆటో డ్రైవర్ రాజు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.పది వేలు ఇస్తున్నానని చెప్పుకుంటున్నారని...ఫైన్లు, ఇతరత్రా రూపేణా అంతకు నాలుగింతలు తమ నుంచి వసూలు చేసుకున్నారని ఆరోపించాడు.

గడిచిన ఐదేళ్లలో నిరుద్యోగులకు అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయని, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కూడా దొరకడం లేదని కార్తీక్ అనే యువకుడు పేర్కొన్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన ఐదేళ్లలో నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోయాయని, చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకురావడం ఇబ్బందిగా మారిందని హెచ్‌బీ కాలనీకి చెందిన రాజేశ్వరి అనే గృహిణి పేర్కొన్నారు. బస్ చార్జీలు భారం ఐదేళ్లలో రెట్టింపు అయిందని, వేతనంలో పది శాతం చార్జీలకే సరిపోతోందని ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న రుక్మిణి అనే యువతి పేర్కొంది. కూటమి ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం తమకు ఎంతో మేలు చేస్తుందని ఆమె తెలిపింది. నిరుద్యోగులకు జగన్ సర్కారు చేసినంత మోసం, అన్యాయం ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ చేయలేదని నాగరాజు అనే నిరుద్యోగి పేర్కొన్నాడు. గడిచిన ఏడేళ్ల నుంచి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నానని, ఒక్కసారి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు.

మద్యంతో ఆరోగ్యాన్ని పూర్తిగా గుల్ల చేశాడని, గతంలో ఎప్పుడూ చూడని, వినని మద్యాన్ని అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నాడని లారీడ్రైవర్‌గా చేసే గొల్లబాబు పేర్కొన్నారు. నిరుద్యోగులకు కూటమి అందిస్తానన్న నిరుద్యోగ భృతి అద్భుతంగా ఉందని, అందుకే కూటమికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్టు మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన సురేష్ అనే యువకుడు పేర్కొన్నాడు. ఉచిత బస్సు పథకం, గ్యాస్ సిలిండర్లు పంపిణీ, నెలకు రూ.1500 స్కీమ్‌తో మహిళలకు చంద్రబాబు ఆర్థిక భరోసా ఇస్తున్నారని, ఈసారి కూటమికి ఓటేస్తే మేలు జరుగుతుందని ఆరిలోవ ప్రాంతానికి చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ పేర్కొన్నారు. చంద్రబాబుకు అధికారాన్ని అందిస్తే నిరుద్యోగులకు మేలు కలుగుతుందని, ఐటీ రంగానికి బూమ్ వస్తుందని ప్రముఖ ప్రైవేటు సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. వ్యాపారానికి ఊపు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని ఒక వస్త్ర వ్యాపారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధి విషయంలో చంద్రబాబుకు విజన్‌ఉందని, ఐటీ, ఆర్థిక రాజధానిగా విశాఖ వెలుగొందాలంటూ కూటమికి అవకాశం కల్పించాలని ప్రముఖ ఐటీ సంస్థలో హెడ్‌గా పనిచేస్తున్న ఒకాయన పేర్కొన్నారు.

ప్రజలకు మేలు చేసే ప్రయత్నం చేశారు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు కొంత మేలు చేసే ప్రయత్నం జగన్ చేశాడని రాజు అనే యువకుడు పేర్కొన్నాడు. ప్రభుత్వ స్కూల్స్‌ను మార్చారని ప్రశంసించారు. అప్పులు చేస్తున్నాడని చెబుతున్న వారంతా...గత పాలకులు చేసిన అప్పులు గురించి కూడా చెప్పాలని, నిరుపేదలకు అండగా ఉండేందుకు జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడని అప్పలనాయుడు అనే ప్రైవేటు ఉద్యోగి పేర్కొన్నారు. ఐదేళ్లలో జగన్ పాలన బాగానే ఉందని, ఏ ప్రభుత్వం వచ్చినా ధరలు పెరగక తప్పదని రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ పేర్కొన్నాడు. రోడ్ల విషయంలో మాత్రం జగన్ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించిందని, మిగిలిన అనేక పథకాలు విషయంలో మాత్రం పాలన మెరుగ్గానే ఉందని ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేసే సుభాష్ పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేశాడని ఆరిలోవ ప్రాంతానికి చెందిన రోజా అనే మహిళ వెల్లడించారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

ప్యాట్లు కేటాయించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పురుషులు, మహిళలు, విభిన్న ప్రతిభావంతులు/వృద్ధులకు వేర్వేరుగా మూడు క్యూలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. పోలింగ్ ప్రారంభ సమయానికి 48 గంటలు అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రచారం నిలిపివేయించడం జరిగిందన్నారు. అయితే ఆదివారం సాయంత్రం వరకు వీధుల్లో నలుగురికు మించకుండా ప్రచారం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించేది లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఓటర్లంతా తమ ఫోన్లు ఇంటి వద్ద ఉంచి ఓటేయడానికి రావాలని కోరారు. జిల్లాలో 94 శాతం వరకు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశామని, స్లిప్పుతో ఓటేయడానికి రావాలన్నారు. ఒకవేళ స్లిప్పు లేకపోయినా ఎపిక్ కార్డు తీసుకుని వస్తే పోలింగ్ కేంద్రంలో పీవోకు ఒక డిక్లరేషన్ ఇచ్చి ఓటు వేసుకోవచ్చునన్నారు.

నేడు ఏయూలో ఈవీఎంలు పంపిణీ

ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ తరలింపునకు 700 వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత తిరిగి ఏయూలో స్ట్రాంగ్ రూమ్‌కు బ్యాలెట్ యూనిట్లు తీసుకువస్తామన్నారు.

13న పెయిడ్ హాలిడే

పోలింగ్ నేపథ్యంలో ఈనెల 13న ఆర్జిత సెలవుగా ప్రకటించామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కార్మిక శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఆ రోజు అందరూ ఓటు హక్కు వినియోగించునేందుకు వ్యాపార సంస్థలు తమ పరిధిలో ఉద్యోగులు, కార్మికులకు అనుమతి ఇవ్వాలన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

ఎన్నికలు సజావుగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామన్నారు. డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో సీనియర్ అధికారుల పర్యవేక్షణలో పనిచేసే కంట్రోల్ రూమ్‌లో 0891-2590100కు లేదా టోల్‌ఫ్రీ నంబరు 1950కు ఫోన్ చేయాలని సూచించారు.

ఇంకా కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు జిల్లాలో పర్యటించడంతోపాటు అందుబాటులో ఉంటారన్నారు. ఆది, సోమవారాలు పత్రికల్లో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు జిల్లా స్థాయిలోని ఎంసీఎంసీ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు. లేకపోతే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



శ్రీదేవి, భూదేవి సమేతంగా పూజలందుకున్న శ్రీవారు

ఎస్టీబీఎల్ దివ్యక్షేత్రంలో శ్రీవారికి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం, మే 11: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో వైశాఖ మాసం మొదటి శనివారాన్ని పురస్కరించుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున ప్రధాన అర్చకులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేదపండితులు స్వామివారిని పంచామృతాలతో అభిషేకించాక ప్రత్యేక పుష్పాలతో తోమాల సేవ చేసి పూజలు జరిపారు. సాయంత్రం దివ్యక్షేత్రంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసి పలు రకాల పుష్పాలతో సహస్ర నామార్చన, నక్షత్ర హారతి, శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజాది కార్యక్రమాల్లో దివ్యక్షేత్రం పాలక మండలి సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా శ్రీవారిని అలంకరించేందుకు గాను తులం బంగారు చైన్‌ను షీలానగర్‌కు చెందిన కృష్ణ ప్రదాన్ దంపతులు ట్రస్టీలకు అందజేశారు.

ఘనంగా గోపీజనవల్లభస్వామి ఆలయ వార్షికోత్సవం



వేపగుంట, మే 11: ఇక్కడి భరత్‌నగర్ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో ఉన్న గోపీజనవల్లభ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఏడు గంటలకు స్వామవారిని ఆవుపాలతో అభిషేకించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భగవద్గీత పారాయణం, ప్రత్యేక పూజలు జరిపారు. శాంతిగీత భగవద్గీత యజ్ఞాన్ని వేదమంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజల్లో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెందుర్తి స్టేషన్‌ను సందర్శించిన సీపీ

పెందుర్తి, మే 10: శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సార్వత్రి ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులు విధులు నిర్వర్తించాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను శనివారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల భద్రతకు సంబంధించి శాఖాపరంగా చేపట్టిన చర్యలను సమీక్షించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఎన్నికల విధుల నిమిత్తం వచ్చిన పోలీసు సిబ్బందితో సీపీ మాట్లాడారు. ఎన్నికల నిబంధనను అనుసరించి అందరూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

మూతపడిన మద్యం దుకాణాలు

గోపాలపట్నం, మే 11: ఎన్నికల నిబంధనల మేరకు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడి మద్యం దుకాణాలకు ఎక్సైజ్ సిబ్బంది సీళ్లు వేశారు. ఎన్నికలు ముగిసేంత వరకు మద్యం విక్రయాల నిషేధం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వలు ఉంచినా, మద్యం విక్రయించినా తగిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మఫ్టీలో ప్రత్యేకంగా నిఘా పెట్టారు. కాగా మద్యం దుకాణాల మూసివేతలో మందుబాబులు నానా పాట్లు పడుతున్నారు. దీంతో ముందు జాగ్రత్తగా ఎక్కువ బాటిళ్లు కొనుగోలు చేసిన వారివద్ద అధిక ధరకు మద్యం కొనుగోలు చేసేందుకు సైతం సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది.

సినిమా గైడ్

- **బాక్:** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు:** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం:** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి:** వెంకటేశ్వర.
- **రత్నం:** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది:** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్:** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్:** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్:** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 22, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 34, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 38, బీరకాయలు 44, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 22, క్యారెట్ 36, దొండకాయలు 27, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 46, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 98, గోరుచిక్కుడు 36, దోసకాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 40, కీరదోస 30, క్యాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 66, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286

నగదు పంపిణీ షురూ..

ప్రచారం ముగియడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు డబ్బులు అందజేతపై దృష్టిసారించిన వివిధ రాజకీయ పార్టీలు

పూర్తి స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ చేయకుండా అభ్యర్థులకే టోకరా వేస్తున్న మధ్యవర్తులు

నగదు తమకు ఇవ్వలేదంటూ పలువురు రోడ్డెక్కుతున్న వైనం



గాజువాక, మే 11: సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం నుంచి తెర పడడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నగదు పంపిణీపై దృష్టిసారించారు. ప్రతి వార్డులో మూడేసి బృందాలతో నగదు పంపిణీ చేస్తున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓటర్ స్లిప్పులను పరిశీలించడంతో పాటు తమ వద్దనున్న ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి మరీ సంబంధిత ఇళ్ల వారికి నేరుగా నగదు అందజేస్తున్నట్టు సమాచారం. ప్రధాన పార్టీలు ఒక్కో ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో సామాజిక వర్గాలు, ప్రధాన రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు తదితర అంశాలను అభ్యర్థులు ప్రాతిపదికగా తీసుకుని ఎక్కడెక్కడ ఎక్కువ నగదు పంపిణీ చేయాలన్న దానిపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. టీడీపీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ప్రధాన సామాజిక వర్గాల ఓటర్లను నగదు తాయిలాలతో తమ వైపుతిప్పుకునేందుకు గాను ఆయా ఓటర్లకు మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు పంపిణీ చేస్తున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి.

డబ్బుల పంపిణీలో మధ్యవర్తుల చేతివాటం

వార్డుల వారీగా డబ్బులు పంపిణీ చేసే ముందు సంబంధిత బృందాలకు ఆయా పార్టీల అభ్యర్థులు పలు సూచనలు చేసినట్టు తెలిసింది. వార్డుల్లో ఓట్లు ఉన్న వారందరికీ నగదు పంపిణీ చేయాలని వారు సూచించినప్పటికీ మధ్యవర్తులు మాత్రం కొంతమందికే నగదు పంపిణీ చేసి, మిగతా వారికి ఇవ్వకుండా చేతులెత్తేయడంతో డబ్బులు అందనివారు తమకెందుకు ఇవ్వలేదంటూ రోడ్డుక్కుతున్నారు. ఇలాగైతే సంబంధిత పార్టీకి ఓట్లు వేయబోమని ఖరాకండిగా చెబుతుండడం వంటి వ్యవహారాలు ఆయా అభ్యర్థుల దృష్టికి వెళ్లడంతో వారు తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా నగదు పంపిణీ గురించే చర్చించుకుంటున్నారు. మధ్యవర్తులు తమకు నగదు ఇవ్వనప్పటికీ తమ జాబితాలో డబ్బులు చెల్లించినట్టు టిక్ మార్కులు పెడుతున్నారని పలువురు ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మధ్యవర్తులను సైతం వారు నిలదీస్తూ వాగ్వాదాలకు దిగుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆదివారం మధ్యాహ్నంలోగా తమకు నగదు చెల్లించకపోతే ఆయా పార్టీల కార్యాలయాలకు వెళ్లేందుకు కూడా కొంతమంది సిద్ధపడుతున్నారు.

CASTS AND THEIR VOTES	
KTB	71300
YADAVA	51500
VELAMA	50400
REDDY	20200
GAVARA	17000
MUSLIM	16500
SETTIBALIJA	15000
KAMMA	12500
FISHERMEN	10500
MAADIGA	8500
MAALA	7600
KSHATRIYA	8500
KALINGA	5700
PADMASALI	5500
BRAHMIN	3100
OTHERS	23500
TOTAL	327300

కులాలవారీగా 'గాజువాక' ఓటర్ల లిస్ట్

ఓటర్లకు పూర్తి స్థాయిలో అందని స్లిప్పులు!

సోమవారం పోలింగ్ జరగనుండగా శనివారం వరకు చాలామంది ఓటర్లకు స్లిప్పులు అందలేదు. ఈ స్లిప్పులు ఉన్నవారికే ఆయా పార్టీల మధ్యవర్తులు నగదు చెల్లింపులు జరుపుతుండడంతో స్లిప్పులు లేని వారు గగ్గోలు పెడుతున్నారు. దీంతో చాలామంది స్లిప్పుల కోసం ఎవరి దగ్గరకు వెళ్లాలో కూడా తెలియక తికమక పడుతున్నారు. వాస్తవానికి ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల స్లిప్పులు ఇవ్వాలి. కానీ చాలామంది తమకు స్లిప్పులు అందలేదని వాపోతున్నారు. వీటి కోసం శనివారం సచివాలయాలకు వెళితే సెలవు అని తెరవలేదని చెబుతున్నారు.



ఎంవీపీ కాలనీలో ర్యాలీలో పాల్గొన్న శ్రీభరత్, తదితరులు



సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో మహిళా ఉద్యోగులతో శ్రీభరత్

అభివృద్ధి, సంక్షేమమే కూటమి అజెండా

టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాఖపట్నం, మే 11: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రధాన అజెండా అని ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. శనివారం ఆయన తూర్పు అసెంబ్లీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి ఎంవీపీ కాలనీ, అప్పుఘర్, జాలారిపేట ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలంటే చంద్రబాబునాయుడు పాలనతోనే సాధ్యమన్నారు. అధికారంలో లేకపోయినా టీడీపీ మత్స్యకారులతోనే ఉందని, మత్స్యకారులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తూనే ఉందని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రానికి మంచి చేసేవారిని ఎన్నుకోవాలని, ముంచేసేవారిని ఓటు అనే ఆయుధంతో ఓడించాలని కోరారు. ఎంపీగా ఒక్క ప్రాజెక్టు కూడా తేలేని వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా నిలబడి గెలిపించమని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరూ ఓటు వేసి, కూటమి అభ్యర్థులను గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించాలి

జగదాంబ కూడలి: యువత భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ పిలుపునిచ్చారు. శనివారం సౌత్ షాపింగ్ మాల్‌లో సేల్స్‌గర్ల్స్, సిబ్బందిని కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు వివరించారు. విశాఖ నగరంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరాశకు లోనవుతుందన్నారు. నిరుద్యోగులకు టీడీపీ హయాంలో భృతి కల్పించినట్టు గుర్తుచేశారు. అలాగే, పరిశ్రమల స్థాపనకు విశేష కృషి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడం ద్వారా ఉపాధి అవకాశాలు సాధ్యమవుతాయన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీగా ఉన్న తనకు సైకిల్ గుర్తుపైన ఓటేయాలన్నారు. ఈ నేపథ్యంలో సినీ కామెడీ నటుడు అంబటి శ్రీను షాపింగ్ మాల్‌లో సేల్స్‌గర్ల్స్, సిబ్బందితో కలిసి సందడి చేశారు. భరత్‌తో కరచాలనానికి సిబ్బంది ఆసక్తి చూపారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం సహకారంతో జరిగినఈ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది.

పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తా..

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి. మే 11: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తానని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. సుజాతనగర్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు నెలల్లో పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆ తర్వాత దీని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. తాను అలా కల్లిబొల్లి కబుర్లు చెప్పనని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ సమస్య పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఆదేవిధంగా నియోజకవర్గంలోని కాలుష్య గ్రామం తాడి తరలింపు, ఎన్టీపీసీ ప్రభావంతో కాలుష్య గ్రామాల ప్రజలకు భద్రత కల్పిస్తామన్నారు. పరవాడ ఫార్మాసిటీ కంపెనీల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిందని, సీఎం జగన్‌కు బై బై చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పంచకర్ల పేర్కొన్నారు. వైసీపీ మేనిఫెస్టోలో 98 శాతం హామీలను అమలు చేశానంటున్న జగన్.. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానన్న హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలంతా కూటమి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



పంచకర్ల రమేశ్‌బాబు

ఎన్ఎస్‌టీఎల్‌లో ముగిసిన జాతీయ టెక్నాలజీ డే వేడుకలు

స్వదేశీ పరిజ్ఞానంతోనే క్షిపణులు, టార్పిడోల తయారీ

సంస్థ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్



అబ్దుల్ కలామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వరుగీస్, ఇతర శాస్త్రవేత్తలు

గోపాలపట్నం, మే 11: ఎన్ఎస్‌టీఎల్‌లో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ టెక్నాలజీ డే వేడుకలు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల నిరంతర కృషి ఫలితంగా డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్న క్షిపణులు, టార్పిడోలతో 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించినవేనని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు విద్యాసంస్థలు సంయుక్తంగా పరిశోధన, అభివృద్ధి రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలపే శక్తి సామర్థ్యాలు ఉన్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో దేశాన్ని సాంకేతికంగా అగ్రగామిగా నిలపడానికి ప్రతిఒక్క శాస్త్రవేత్త, యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌టీఎల్‌లో పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నమూనాల్లో ఉత్తమంగా నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకుముందు ఎన్ఎస్‌టీఎల్ ప్రవేశద్వారం వద్దగల డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహానికి ముఖ్యఅతిథులు, శాస్త్రవేత్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నేషనల్ సైన్స్ డే చైర్మన్ (ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త ఎఫ్) డాక్టర్ కిశోర్‌కుమార్, ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త (డీ) డాక్టర్ హెచ్ఎస్ దాస్, ఎన్ఎస్‌టీఎల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందించిన ఉక్కు డైరెక్టర్ (కమర్షియల్) ప్రసాద్, తదితరులు

బాక్సింగ్‌లో ఉక్కు క్రీడాకారులకు బంగారు పతకాలు

ఉక్కుటౌన్‌షిప్, మే 11: ఆలిండియా స్థాయి స్టీల్‌ప్లాంట్ల అంతర్ బాక్సింగ్ పోటీల్లో ఉక్కు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. టాటానగర్‌లో ఇటీవల జరిగిన పోటీల్లో జూనియర్ విభాగంలో రామ్‌చరణ్ కుమార్, లికిత్‌కుమార్ బంగారు పతకాలను సాధించారు. రామ్‌చరణ్ బెస్ట్ బాక్సర్‌గా నిలిచాడు. అలాగే సబ్ జూనియర్ విభాగంలో దిల్లేశ్, నరేంద్రకుమార్, కె.సాయి లోహిత్‌లు పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. నరేంద్రకుమార్ ఇటీవల నోయిడాలో జరిగిన పోటీల్లో సిల్వర్ పతకం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఉక్కు డైరెక్టర్ (కమర్షియల్) జీవీఎన్ ప్రసాద్, సీజీఎం (మెడికల్) కేహెచ్ ప్రకాశ్, బాక్సింగ్ కోచ్ కె.శ్రీనివాసరావులు శనివారం ప్లాంట్‌లో అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చేసే వారికే ఓట్లు వేయండి: పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం,మే 11: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులకే విశాఖ వాసులు, ఉక్కు కార్మికులు, నిర్వాసిత గ్రామాల ప్రజలు సోమవారం జరగనున్న ఎన్నికల్లో ఓట్లు వేయవలసిందిగా ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,185వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని వినియోగించి విజన్ ఉన్న నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. మూడేళ్లుగా ఉక్కు కార్మికులు ఆందోళనలు చేస్తున్న సమయంలో వారికి అండగా నిలిచింది ఎవరు, సంఘీభావం ఇస్తున్నట్టు నటించి వెన్నుపోటు పొడిచిన వాళ్లు ఎవరన్నది అందరికీ తెలుసునని, అటువంటి పార్టీలకు చరమగీతం పాడాలన్నారు. అందరూ విజ్ఞతతో ఓటు వేయాలని, ప్రలోభాలకు లొంగవద్దని కోరారు. ప్రజలందరి ఓట్లపైనే స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తు ఆధారపడి ఉందన్న సత్యాన్ని అందరూ గ్రహించాలన్నారు. కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్లాంట్‌కు సొంత గనులను కేటాయించి ఉక్కు అభివృద్ధికి సహకరించకపోతే భవిష్యత్తులో ఎదుర్కొనే పరిణామాలకు రాజకీయ పార్టీల నాయకులే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ప్రచారంలో విక్టరీ సింబల్ చూపుతున్న శ్రీభరత్

ఉక్కు కర్మాగారం పరిరక్షణకే తొలి ప్రాధాన్యం

తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

ఉక్కుటౌన్‌షిప్, మే 11: తనను గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకే తొలి ప్రాధాన్యం ఇస్తానని, ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకుంటానని తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిపాలన భవనం సెంటర్ వద్ద శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ఉద్యమ దీక్షల శిబిరానికి ఒకరోజు కూడా మంత్రి రాలేదని, ముఖ్యమంత్రి కనీసం పోరాట కమిటీ నాయకులను పట్టించుకోలేదని విమర్శించారు. నాడు ప్లాంట్ బీఐఎఫ్ఆర్‌కు వెళ్లిపోతే టీడీపీ కాపాడిందని, ఇప్పుడు కూడా అలా కాపాడతామన్నారు. స్టీల్‌ప్లాంట్ ఈ దుస్థితికి రావడానికి వైసీపీయే ప్రధాన కారణమని మండిపడ్డారు. వైసీపీ దుర్మార్గ పాలనను అంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించవలసిందిగా శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు అడుసుమల్లి దీప్తి, విళ్లా రామ్మోహన్‌కుమార్, కోగంటి లెనిన్‌బాబు, సోమన్న, నాగేశ్వరరావు, పెంటారావు, ఎ.మణికుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వాహనాల ర్యాలీలో పాల్గొన్న శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు

గాజువాకలో కూటమి ర్యాలీ

గాజువాక, మే 11: రాష్ట్రంలో కూటమి విజయంతోనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. గాజువాకతో పాటు పరిసర ప్రాంతాల్లో శనివారం ఆయన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంలో ద్విచక్ర వాహనాల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గ పాలన అంతానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. విశాఖను వైసీపీ ప్రభుత్వం విధ్వంసం చేసిందని,ప్రధాన కూడళ్లలోని భూములు, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతందని, వీటివల్ల ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాకలో ఎక్కడ చూసినా కూటమికి సంపూర్ణ మద్దతు లభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సోమవారం జరగనున్న ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీభరత్ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జనసేన ఇన్‌చార్జి కోన తాతారావు, కార్పొరేటర్లు, పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న 'పల్లా'

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత ప్రమాదకరం: పల్లా

వైసీపీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత ప్రమాదకరమైనది టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. అగనంపూడి శివారు లక్కరాజుపాలెంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ మన స్థలాలు, ఇళ్లు చేజారిపోకుండా ఉండాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని, చంద్రబాబు సీఎం కాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేస్తారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సింహాచలేశుని దర్శనం కోసం క్యూ లైన్లలో వేచివున్న భక్తులు

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, మే 11: వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలిరావడంతో సింహగిరి కిటకిటలాడింది. సాధారణంగా భక్తులు శనివారం ఎక్కువ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడం, పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు రోజు కావడంతో ఉదయం నుండే భక్తుల రాక మొదలైంది.

దీంతో శనివారం ఒక్క రోజే భక్తుల రద్దీ వల్ల అప్పన్న ఖజానాకు సుమారు రూ.31.3 లక్షల ఆదాయం సమకూరింది. అత్యధికంగా శ్రీఘ్రదర్శనం రూ.100, అతి శ్రీఘదర్శనం రూ.300 టికెట్ల విక్రయాల ద్వారా రూ.17.27లక్షలు, రూ.15 లడ్డూ, రూ10 పులిహోర ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.9.62లక్షలు, ఇతర మార్గాల మరికొంత ఆదాయం లభించింది. భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి సిబ్బందిని అప్రమత్తం చేసి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

అగనంపూడి, మే 11: కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ అగనంపూడి పరిసర ప్రాంతాల్లో తెలుగు మహిళ 79వ వార్డు వార్డు అధ్యక్షురాలు గొల్లవిల్లి కనకభవానీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శనివాడ, శ్రీనివాసనగర్, ప్రశాంతినగర్‌లలో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రయోజనాలను వివరించడంతో పాటు వైసీపీ ప్రభుత్వ అవినీతిని ప్రజలకు తెలియజేశారు.



శాంతిపురం ప్రచారంలో విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక

విష్ణుకుమార్‌రాజును గెలిపించాలి

» బీజేపీ నేతల విస్తృత ప్రచారం

సీతమ్మధార, మే 11: ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజును గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్, విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపికలు అభ్యర్థించారు. సీతంపేట శాంతిపురం ప్రాంతంలో శ్యామలా దీపిక ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానికులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా విష్ణుకుమార్‌రాజును గెలిపిస్తే పేదలకు అండగా, అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీ రాక్షస ప్రభుత్వం పోవాలన్నారు. ప్రధానమంత్రిగా మోదీని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను ఆశయ సాధనకు మద్దతుగా నిలవాలన్నారు. కప్పరాడలో బీజేపీ నాయకులు సునిల్ అగర్వాల్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు విష్ణుకుమార్ రాజును గెలిపించుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు.



ప్రచారంలో బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్



ప్రచారంలో వంశీకృష్ణ, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



బైక్ ర్యాలీలో కూటమి శ్రేణులు

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

» దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, మే 11: ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఎన్నికల ప్రచారంలో భాగంగా మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. డాబాగార్డెన్స్ ఎల్ఐసీ దరి అంబేద్కర్ విగ్రహం కూడలి నుంచి ఈ ర్యాలీ ప్రారంభమైంది. జగదాంబ, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం మీదుగా తిరిగి అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. జనసేన, తెలుగుదేశం, బీజేపీ జెండాలతో రహదారులు కళకళలాడాయి. జై..జనసేన..జై టీడీపీ..జై బీజేపీ అంటూ ముందుకు కదిలారు.కూటమి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి అంటూ..బైక్ ర్యాలీలోని పాల్గొన్న ప్రజలు నినాదాలు చేశారు.ప్రచార వాహనంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజలకు అభివాదం చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలపించాలని ప్రజలను కోరారు. టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జగదాంబ కూడలి: దక్షిణ నియోజవర్గంలో కూటమి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ విజయవంతమైంది. ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజైన శనివారం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్, టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ నేతృత్వంలో జనసేన, బీజేపీపార్టీ శ్రేణులు, యువకులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జగదాంబ జంక్షన్, పూర్ణామార్కెట్ మీదుగా సాగింది. ప్రజలనుంచి స్పందన లభించింది. బైబై వైసీపీ అంటూ కూటమి శ్రేణులు నినాదాలు చేశారు.



ర్యాలీలో కేకే రాజు



ఏకలవ్యకాలనీలో నమూనా బ్యాలెట్‌తో వివరిస్తున్న దృశ్యం

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయాలి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

అక్కయ్యపాలెం, మే 11 : గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటు వేయాలని ప్రజలకు ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు అభ్యర్థించారు. కేకే రాజు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ, రోడ్డు షో జరిగింది. ఈ ర్యాలీ ఉత్తరం వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై బీఆర్‌టీసీ రోడ్డు, సీతమ్మధార, సత్యం జంక్షన్, గురుద్వారా తదితర ప్రాంతాల మీదుగాసాగి ఇనార్బిట్ మాల్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, వీకేపీసీపీఐ ఆర్ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ననపల చంద్రమౌళి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

కంచరపాలెం: గాంధీనగర్‌లో కేకే రాజు ప్రచారం చేశారు. కూటమి నేతల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్పొరేటర్ శశికళ, కె.పి.రత్నాకర్ త పాల్గొన్నారు.

మాధవధార: 51వవార్డు ఏకలవ్య కాలనీలో శనివారం కేకే రాజు ఈవీఎం నమూనాతో ఓటర్లకు అవగాహన కల్పించారు.నిరక్షరాస్యులకు తన ఫ్యాన్ గుర్తు చూపి ఓటు వేసే ప్రక్రియను చేసి చూపించారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, 51వ వార్డు కార్పొరేటరు ఆర్.వెంకటరమణ, నాయకులు ఉన్నారు.

ధర్మానికి... అధర్మానికి జరిగే యుద్ధం ఇది: కేకేరాజు

సీతమ్మధార: ప్రస్తుత ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి నాయకులకు ఓటమి భయం వెంటాడుతుందని, అందుకే అనైతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో ఓ జాతీయ పార్టీకి సంబంధించి ఎమ్మెల్యేగా, ఫ్లోర్‌లీడర్‌గా పని చేసిన విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర అభివృద్ధికి వెలగబెట్టింది ఏ ముందని ప్రశ్నించారు. 24, 25వ వార్డుల్లో కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కేకే రాజు చేపట్టిన ర్యాలీకి స్వాగతం పలికారు.

'ప్రజల ఆస్తుల తాకట్టుకే ల్యాండ్ టైటిలింగ్'

మహారాణిపేట, మే 11: దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి జగన్ ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అవ ఎలు చే సిన ట్లు కూటమి పార్టీల లీగల్ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం మాట్లాడారు. జగన్ ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టేశారని, రానున్న రోజుల్లో ప్రజల ఆస్తులను లాక్కోవాలనే దురుద్దేశంతోనే ఈ చట్టాన్ని తీసు కువచ్చారన్నారు. భూ సమస్యలపై న్యాయస్థానాలకు వెళ్లేందుకు వీలులేకుండా ఈ చట్టంలో పొందుపరచడం దారుణమన్నారు. సమావేశంలో లీగల్ సెల్ నాయకులు బి. రాజశేఖర్, పి. గిరిధర్, పృథ్వీరాజ్, పట్టాభిరామ్. శ్రీనివాస్, రేవతి, బాలకృష్ణ తదితరులతోపాటు పలువురు న్యాయ వాదులు పాల్గొన్నారు.



లీగల్ సెల్ నాయకుల నిరసన

వైసీపీని తరిమికొట్టాలి: దళిత సంఘాల నేతలు

వైసీపీ ప్రభుత్వం ఎస్సీలపై కక్ష కట్టినట్టు వ్యవహరిస్తోందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాలమహానాడు నేతలు ఆరోపించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. బెస్ట్‌అవైలబుల్ స్కూల్స్‌ను ఎత్తేశారన్నారు. దళిత డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టి ఆయన మృతికి కారణమయ్యారన్నారు. ఐదేళ్లుగా ఎస్సీలను మోసగించిన వైసీపీనితరిమి కొట్టాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దు

» 'ఉత్తరం' జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనారాయణ

సీతమ్మధార, మే 11: డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దని జై భారత్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీవీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. నక్కవానిపాలెం ప్రాంతంలో పర్యటించారు. ముందుగా అక్కడి ఉమానీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుని ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం, ప్రజలజీవితాల్లో వెలుగు నింపాలని ఉద్దేశంతో తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు. బిజినెస్‌మేన్‌లకు ఓటువేస్తే వారు మీ జీవితాలను తాకట్టుపెడతారన్నారు.



ప్రచారం చేస్తున్న లక్ష్మీనారాయణ

పట్టుబడిన రూ.7 కోట్లు ఎవరివో..?

ఉత్తర నియోజకవర్గంలో రూ.7 కోట్లు పట్టుబడినట్లు ప్రచారం జరుగుతోందని, ఆ డబ్బు ఎవరిదని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. కొందరు రూ. 11 కోట్లు అని ప్రచారం సాగిస్తున్నారన్నారు. ఆ డబ్బు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థికి చెందినందున ధనబలంతో మీడియాలో రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారేమోనని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధంగా డబ్బు, మద్యంతో ప్రజలను మభ్యపెట్టడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సిద్ధం: సీపీ

విశాఖపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్టు నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. బందోబస్తు విధులపై అధికారులు, సిబ్బందికి శనివారం ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నగరవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కుని వినియోగించుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలోని రౌడీషీటర్లు 5,216 మందిని బైండోవర్ చేశామన్నారు.

ఓటర్లలో చైతన్యం

... 5వ పేజీ తరువాయి

కాదీ సెలవు. నిర్లక్ష్యం వహించకుండా, నేను ఒక్కడినే వేయకపోతే ఏమవుతుంది?...అనే ఆలోచన చేయకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో, జిల్లాల్లో ఉన్న వారు సైతం ఈ ఓటు హక్కును వినియోగించుకోవడానికి, సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి స్వస్థలాలకు వస్తున్నారు. వెళుతున్నారు. ఉపాధి కోసం విశాఖపట్నం వలస వచ్చిన వారు లక్షల్లోనే ఉన్నారు. వారిలో చాలామందికి స్వగ్రామాల్లోనే ఓటు హక్కు ఉంది. అటువంటి వారంతా శనివారమే ఊళ్లకు పయనమయ్యారు. కొందరు రైళ్లలో, మరికొందరు బస్సుల్లో, కార్లలో వెళ్లారు. సోమవారంఉదయం పోలింగ్ కావడంతోఆదివారం వెళ్లేందుకు కొందరు ఏర్పాట్లు చేసుకున్నారు.

కూటమిని గెలిపించేందుకు చెన్నై నుంచి రాక



కూర్మన్నపాలేనికి చెందిన కె.శ్రీనివాసరావు చెన్నైలో ఉద్యోగం చేస్తున్నారు. భార్య తేజస్వినితో కలిసి ఓటు వేయడానికి ఇక్కడికి వచ్చారు. వైజాగ్ అభివృద్ధి కావాలన్నా,యువతకు రాష్ట్రంలో ఉద్యోగం కావాలన్నా విధిగా కూటమి అభ్యర్థులు గెలవాలని, అందుకే ఖర్చుకు వెనకాడకుండా వచ్చానని తెలిపారు.

ఓట్ల కోసం కోట్లు

... 5వ పేజీ తరువాయి

ఓటుకు రూ.1,500 చొప్పున పంచారు. డబ్బులు తక్కువ ఇచ్చినా తనకే ఓట్లు వేస్తారని ఆయన విశ్వసిస్తున్నారు.

నగరంలోని మరో నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి రూ.50 కోట్లు బడ్జెట్ పెట్టుకున్నారు. ఏడాది నుంచే వివిధ రూపాల్లో నియోజకవర్గ ప్రజలకు తాయిలాలు అందించారు. విరాళాలు, బహుమతులు, ఆర్థిక సాయం, క్రీడా సామగ్రి ఇలా ఖర్చు చేశారు. ఇప్పుడు ఓటుకు రూ.1,500 పంచుతున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా ఉన్న సీనియర్ నాయకుడు ఓటుకు వేయి రూపాయలు ఇస్తున్నారు. దాంతో పాటు డ్వాక్రా గ్రూపునకు అదనంగా రూ.5 వేల నగదు, ప్రెసిడెంట్, సెక్రటరీలకు రెండు వెండి ప్లేట్లు అందించారు.భీమిలి నియోజకవర్గంలో కూడా నువ్వా?, నేనా? అన్నట్టు పోటీ జరుగుతోంది. ఇక్కడ ఇద్దరూ మిత్రులే. ఎంత ఖర్చు అయినా వెనుకాడరాదని నిశ్చయించుకున్నారు. అయితే ఓటర్లకు చెరో వేయి రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఒకరైతే యువతకు క్రికెట్ కిట్లు అవీ అందించారు. జాతీయ రహదారిని ఆనుకుని, నగరంలో అత్యంత ఎత్తైన భవనం ఉన్న నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇద్దరూ చెరో వేయి రూపాయలు పంచుతున్నారు. ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి కొన్ని ఏరియాల్లో ఓటుకు రూ.1,500 కూడా ఇస్తున్నారు. ఈ పంపిణీల కోసం తెప్పించిన డబ్బులు ఐటీ అధికారులు పట్టుకున్నా ఓ మిత్రుడి సాయంతో గండం నుంచి గట్టెక్కి అందులో అధిక మొత్తం వెనక్కి తెచ్చుకున్నారంటున్నారు.ఓల్డ్‌టౌన్‌గా గుర్తింపు పొందిన నియోజక వర్గంలో అధికార పార్టీ, కూటమి అభ్యర్థులు ఇద్దరూ ఓటుకు వేయి రూపాయల చొప్పున పంచుతున్నారు. ఓట్లు రావని అనుమానంగా ఉన్న ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థి రూ.1,500 పంచుతున్నారు. ఇవి కాకుండా డ్వాక్రా గ్రూపులను ఇంటికి పిలిపించుకొని రూ.20 వేలు చేతిలో పెట్టి, దేవుడి పటంపై ప్రమాణం చేయించుకుంటున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇద్దరూ చెరో వేయి రూపాయలు ఇస్తున్నారు. పెందుర్తిలో కూడా ఓటుకు వేయి రూపాయలే అందిస్తున్నారు.

20 లక్షల మందికి వేయి చొప్పున రూ.200 కోట్లు

పెందుర్తిని కలుపుకొని (విశాఖ పార్లమెంటు పరిధిలోని ఎస్.కోటను మినహాయించి) విశాఖ జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 20,12,373. సగటున ఒక్కో నియోజకవర్గంలో రూ.30 కోట్ల వరకూ పార్టీలు పంచాయని అనుకున్నా సుమారు రూ.180 కోట్ల నుంచి రూ.200 కోట్ల నగదు ఈ నాలుగు రోజుల్లో చేతులు మారింది. ఎన్నికల సంఘం నిఘా ఉన్నా సరే ప్రతి ఇంటికి డబ్బు చేరింది.

వార్డు నాయకుల నొక్కుళ్లు

ప్రతి నియోజకవర్గంలోను అభ్యర్థులు పంపిణీకి ఇచ్చిన మొత్తంలో కింది స్థాయి నాయకులు 20 శాతం సొమ్మును నొక్కేశారు. చేతికి ఇచ్చిన జాబితాలో కొందరికే డబ్బులు ఇచ్చి, అందరికీ ఇచ్చినట్టు టిక్ మార్కు పెట్టేసుకున్నారు. అపార్టుమెంట్లకు ఈసారి డబ్బులు పంపిణీ చేయలేదు. అయినా పంపిణీ చేసినట్టు అభ్యర్థులకు చూపించేశారు. ఇక వీధుల్లో కొందరు పార్టీ అభిమానులు ఉంటారు. వారు ఏ పార్టీ అనేది బహిరంగ రహస్యమే. అలాంటి కుటుంబాలకు ఎదుటి పక్షం నాయకులు డబ్బులు ఇవ్వడం లేదు. దాంతో అక్కడక్కడా చిన్నపాటి ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. డబ్బులు అందని వారు నేరుగా అభ్యర్థి కార్యాలయానికే వెళ్లి ఫిర్యాదు చేస్తున్న ఘటనలు కూడా ఉన్నాయి.

ఫ్యాన్‌కు ఎదురుగాలి

... 5వ పేజీ తరువాయి

తనఖా పెట్టడమేమిటని విమర్శించారు. విశాఖను పాలనా రాజధానిగా చేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి..గడిచిన ఐదేళ్లలో నగరానికి తెచ్చిన కీలక ప్రాజెక్టులు గురించి చెప్పాలని ఐటీ ఉద్యోగిగా పనిచేస్తున్న జశ్వంత్ డిమాండ్ చేశారు. ఐటీ పరిశ్రమ విశాఖలో పూర్తిగా డీలా పడిందని, దీనివల్ల ఉద్యోగాలకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గడిచిన ఐదేళ్లలో రోడ్లను కనీసం పట్టించుకోలేదని, దీనివల్ల వాహనాలు పూర్తిగా పాడయ్యాయని ఆటో డ్రైవర్ రాజు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.పది వేలు ఇస్తున్నానని చెప్పుకుంటున్నారని...ఫైన్లు, ఇతరత్రా రూపేణా అంతకు నాలుగింతలు తమ నుంచి వసూలు చేసుకున్నారని ఆరోపించాడు.

గడిచిన ఐదేళ్లలో నిరుద్యోగులకు అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయని, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కూడా దొరకడం లేదని కార్తీక్ అనే యువకుడు పేర్కొన్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన ఐదేళ్లలో నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోయాయని, చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకురావడం ఇబ్బందిగా మారిందని హెచ్‌బీ కాలనీకి చెందిన రాజేశ్వరి అనే గృహిణి పేర్కొన్నారు. బస్ చార్జీలు భారం ఐదేళ్లలో రెట్టింపు అయిందని, వేతనంలో పది శాతం చార్జీలకే సరిపోతోందని ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న రుక్మిణి అనే యువతి పేర్కొంది. కూటమి ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం తమకు ఎంతో మేలు చేస్తుందని ఆమె తెలిపింది. నిరుద్యోగులకు జగన్ సర్కారు చేసినంత మోసం, అన్యాయం ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ చేయలేదని నాగరాజు అనే నిరుద్యోగి పేర్కొన్నాడు. గడిచిన ఏడేళ్ల నుంచి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నానని, ఒక్కసారి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు.

మద్యంతో ఆరోగ్యాన్ని పూర్తిగా గుల్ల చేశాడని, గతంలో ఎప్పుడూ చూడని, వినని మద్యాన్ని అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నాడని లారీడ్రైవర్‌గా చేసే గొల్లబాబు పేర్కొన్నారు. నిరుద్యోగులకు కూటమి అందిస్తానన్న నిరుద్యోగ భృతి అద్భుతంగా ఉందని, అందుకే కూటమికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నట్టు మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన సురేష్ అనే యువకుడు పేర్కొన్నాడు. ఉచిత బస్సు పథకం, గ్యాస్ సిలిండర్లు పంపిణీ, నెలకు రూ.1500 స్కీమ్‌తో మహిళలకు చంద్రబాబు ఆర్థిక భరోసా ఇస్తున్నారని, ఈసారి కూటమికి ఓటేస్తే మేలు జరుగుతుందని ఆరిలోవ ప్రాంతానికి చెందిన శ్రీలక్ష్మి అనే మహిళ పేర్కొన్నారు. చంద్రబాబుకు అధికారాన్ని అందిస్తే నిరుద్యోగులకు మేలు కలుగుతుందని, ఐటీ రంగానికి బూమ్ వస్తుందని ప్రముఖ ప్రైవేటు సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్న రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. వ్యాపారానికి ఊపు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని ఒక వస్త్ర వ్యాపారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధి విషయంలో చంద్రబాబుకు విజన్‌ఉందని, ఐటీ, ఆర్థిక రాజధానిగా విశాఖ వెలుగొందాలంటూ కూటమికి అవకాశం కల్పించాలని ప్రముఖ ఐటీ సంస్థలో హెడ్‌గా పనిచేస్తున్న ఒకాయన పేర్కొన్నారు.

ప్రజలకు మేలు చేసే ప్రయత్నం చేశారు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు కొంత మేలు చేసే ప్రయత్నం జగన్ చేశాడని రాజు అనే యువకుడు పేర్కొన్నాడు. ప్రభుత్వ స్కూల్స్‌ను మార్చారని ప్రశంసించారు. అప్పులు చేస్తున్నాడని చెబుతున్న వారంతా..గత పాలకులు చేసిన అప్పులు గురించి కూడా చెప్పాలని, నిరుపేదలకు అండగా ఉండేందుకు జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడని అప్పలనాయుడు అనే ప్రైవేటు ఉద్యోగి పేర్కొన్నారు. ఐదేళ్లలో జగన్ పాలన బాగానే ఉందని, ఏ ప్రభుత్వం వచ్చినా ధరలు పెరగక తప్పదని రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ పేర్కొన్నాడు. రోడ్ల విషయంలో మాత్రం జగన్ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించిందని, మిగిలిన అనేక పథకాలు విషయంలో మాత్రం పాలన మెరుగ్గానే ఉందని ట్యాక్సీ డ్రైవర్‌గా పనిచేసే సుభాష్ పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేశాడని ఆరిలోవ ప్రాంతానికి చెందిన రోజా అనే మహిళ వెల్లడించారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

ప్యాట్లు కేటాయించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పురుషులు, మహిళలు, విభిన్న ప్రతిభావంతులు/వృద్ధులకు వేర్వేరుగా మూడు క్యూలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. పోలింగ్ ప్రారంభ సమయానికి 48 గంటలు అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రచారం నిలిపివేయించడం జరిగిందన్నారు. అయితే ఆదివారం సాయంత్రం వరకు వీధుల్లో నలుగురికు మించకుండా ప్రచారం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించేది లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఓటర్లంతా తమ ఫోన్లు ఇంటి వద్ద ఉంచి ఓటేయడానికి రావాలని కోరారు. జిల్లాలో 94 శాతం వరకు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశామని, స్లిప్పుతో ఓటేయడానికి రావాలన్నారు. ఒకవేళ స్లిప్పు లేకపోయినా ఎపిక్ కార్డు తీసుకుని వస్తే పోలింగ్ కేంద్రంలో పీవోకు ఒక డిక్లరేషన్ ఇచ్చి ఓటు వేసుకోవచ్చునన్నారు.

నేడు ఏయూలో ఈవీఎంలు పంపిణీ

ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ తరలింపునకు 700 వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత తిరిగి ఏయూలో స్ట్రాంగ్ రూమ్‌కు బ్యాలెట్ యూనిట్లు తీసుకువస్తామన్నారు.

13న పెయిడ్ హాలిడే

పోలింగ్ నేపథ్యంలో ఈనెల 13న ఆర్జిత సెలవుగా ప్రకటించామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కార్మిక శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఆ రోజు అందరూ ఓటు హక్కు వినియోగించునేందుకు వ్యాపార సంస్థలు తమ పరిధిలో ఉద్యోగులు, కార్మికులకు అనుమతి ఇవ్వాలన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

ఎన్నికలు సజావుగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామన్నారు. డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో సీనియర్ అధికారుల పర్యవేక్షణలో పనిచేసే కంట్రోల్ రూమ్‌లో 0891-2590100కు లేదా టోల్‌ఫ్రీ నంబరు 1950కు ఫోన్ చేయాలని సూచించారు.

ఇంకా కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు జిల్లాలో పర్యటించడంతోపాటు అందుబాటులో ఉంటారన్నారు. ఆది, సోమవారాలు పత్రికల్లో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు జిల్లా స్థాయిలోని ఎంసీఎంసీ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు. లేకపోతే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, మే 11 : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలిరావడంతో సింహగిరి కిటకిటలాడింది. సాధారణంగా భక్తులు శనివారం ఎక్కువ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడం, పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు రోజు కావడంతో ఉదయం నుండే భక్తుల రాక మొదలైంది. దీంతో ఒక్క రోజే అప్పన్న ఖజానాకు రూ.31.3 లక్షల ఆదాయం సమకూరింది.అత్యధికంగా శ్రీఘ్రదర్శనం రూ.100, అతి శ్రీఘదర్శనం రూ.300 టికెట్ల విక్రయాల ద్వారా రూ. 17.27 లక్షలు, రూ.15 లడ్డూ, రూ10 పులిహోర ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.9.62 లక్షలు ఆదాయం లభించింది.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

భీమునిపట్నం (రూరల్), మే 11 : మండలంలోని చిననాగమయ్యపాలెం గ్రామానికి చెందిన చెల్లపిల్ల నర్సింగరావు (28) రెండు రోజులుగా కనిపించడం లేదని అతని భార్య పార్వతి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. నర్సింగరావు చిప్పాడలోని దివీస్ కర్మాగారంలో పని చేస్తుంటాడు. ప్రతిరోజూ ఉదయం ఏడు గంటలకు విధులకు వెళ్లి సాయంత్రం ఆరుకు వస్తుంటాడు ఈనెల 10న డ్యూటీకి వెళ్లకుండా ఇంటి వద్దే ఉండిపోయాడు. టిఫిన్ చేసిన తరువాత బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. ఫోన్ ఇంట్లో విడిచిపెట్టడంతో సమాచారం లేదు. చుట్టు పక్కల గ్రామాల్లోనూ, బంధువుల ఇళ్లల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఆమె పోలీసులకు పిర్యాదు చేసింది. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'గంటా మేనిఫెస్టోలో అవాస్తవాలు'

తగరపువలస, మే 11 : భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిల్లపేట చెరువును అభివృద్ధి చేసానని, చిట్టివలస జూట్‌మిల్లు సమస్యను పరిష్కరించానని మేనిఫెస్టోలో ప్రకటించడం సరికాదని రెండో వార్డుకు చెందిన వైసీపీ నాయకులు విమర్శించారు. శనివారం వారు చిల్లపేట పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చిల్లపేట చెరువు గట్టు ఎత్తు చేసి వదిలిపెడితే తాము ఆ నాడు ధర్నాలు చేశామని, జూట్‌మిల్లు సమస్యను కూడా గంటా ఎప్పుడూ పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జీరు వెంకటరెడ్డి, ఎస్. సరళా కరుణాకర్‌రెడ్డి, బాబాయి రెడ్డి, చేట్ల ఎల్లయ్య రెడ్డి, నమ్మి లక్ష్మణరావు, చిల్ల ప్రమీల, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

'లేనిపోని హామీలతో ప్రజలను మోసం చేసిన జగన్'

విశాఖపట్నం, మే 11 (ఆంధ్రజ్యోతి) : సీఎం జగన్ గత ఎన్నికల్లో లేనిపోని హామీలతో ప్రజలను మోసం చేశారని ఏయూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దొడ్డిగర్ల సువర్ణ రాజు విమర్శించారు. ఐదేళ్లలో జగన్ మాట తప్పిన 101 హామీలతో కూడిన జాబితాను శనివారం ఆయన ప్రకటన రూపంలో విడుదల చేశారు.మద్య నిషేధం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 25 ఎంపీ స్థానాలు గెలిస్తే ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వీటితో పాటు మరో 97 హామీలను జగన్ ఐదేళ్లలో విస్మరించారన్నారు.

మద్యం దుకాణాలు కిటకిట

పద్మనాభం, మే 11 : మండలంలోని పద్మనాభం, రెడ్డిపల్లి, రేవిడి, బీఆర్ తాళ్లవలస తదితర గ్రామాల్లోని ప్రభుత్వ మద్యం దుకాణాలు మందుబాబులతో రద్దీగా మారాయి. శనివారం సాయంత్రం నుంచి సోమవారం వరకు షాపులు మూతపడడంతో మద్యం కోసం ఎగబడ్డారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం

పద్మనాభం, మే 11 : పొట్నూరులో ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథరావు తన తండ్రి జ్ఞాపకార్థం 25 మంది పేదలకు రూ.2 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి. గోపీబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంతో వ్యక్తి హల్‌చల్

సింహాచలం, మే 11 : జీవీఎంసీ 98వ వార్డులోని కుమ్మరివీధి (మెయిన్ రోడ్డు) వద్ద ఆగి ఉన్న 108 వాహనాన్ని గుర్తు తెలి యని వ్యక్తి నడిపి హల్ చల్ చేశారు. దీంతో స్థానికులు భయాందోళనకు గుర య్యారు. శనివారం రాత్రి ఏడు గంటల సమయంలో కుమ్మరివీధి కూడలిలో ఆగి ఉన్న 108 వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి ఆకస్మికంగా నడిపాడు. అక్కడి నుంచి సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నెమ్మదిగా నడుపుతూ తీసుకువచ్చాడు. మార్గమధ్యంలో అనేక విధాలుగా మలుపులు తిప్పడంతో నాలుగు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. విషయం గుర్తించిన స్థానికులు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో వాహనాన్ని అడ్డుకుని, అతన్ని గోపాలపట్నం పోలీసులకు అప్పగించారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 22, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 34, పచ్చిమిర్చి 44, కాకరకాయలు 38, బీరకాయలు 44, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 34, క్యాబేజ్ 22, క్యారెట్ 36, దొండకాయలు 27, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 30, అల్లం (పాతది) 150, బరబటి 46, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 98, గోరుచిక్కుడు 36, దోస కాయలు 22, వె ల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 40, కీరదోస 30, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 66, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న గంటా శ్రీనివాసరావు



ర్యాలీలో గంటా రవితేజతో కలిసి పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

- భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- పీఎంపాలెంలో భారీ బైక్ ర్యాలీ
- పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

కొమ్మాది, మే 11 : కూటమి అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం వారు పీఎంపాలెం క్రికెట్ స్టేడియం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు చేపట్టిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నుంచి మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, తరగరపువలస మీదుగా భీమిలి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గంటా రవితేజ, దాసరి శ్రీనివాస్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : రాష్ట్రానికి చంద్రబాబు పాలన ఎంతో అవసరమని గంటా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలో మంత్రిగా ఉన్నప్పుడు తాను చేసిన అభివృద్ధి ప్రజలకు ఇంకా గుర్తు ఉందని, మళ్లీ ఈ ఎన్నికల్లో విజయం సాధించి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని చెప్పారు. ఆయన మధురవాడ పరిసరాల్లో కూటమి నాయకుల బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక రక్షణ, ఉచిత బస్సు ప్రయాణం వంటివి అమలవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా రవితేజతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

సాగర్‌నగర్ : జీవీఎంసీ 8వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు రాజేష్ అగర్వాల్ తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో గంటా వారికి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. 8వ వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, టీఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నగోపి, దొరబాబు, కాటూరి వీర్రాజు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి.

ఆనందపురం : మండలంలో వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ముచ్చర్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన ఎం. వెంకటేష్, పి. అప్పలరమణ, నాగరాజు, సాయి, జె. సోమినాయుడు, పైలా రమణ, బి. నాగేష్, ఎ. అప్పలస్వామి, బత్తిన చిన్న, బత్తిన పైడిరాజు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఎంపీటీసీ సభ్యురాలు పిన్నింటి నారాయణమ్మ భర్త రమణ శనివారం గంటా సమక్షంలో తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. స్థానిక టీడీపీ నాయకుడు రామరాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

సింహాచలం :గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌కు మద్దతుగా 98వ వార్డులో కార్పొరేటర్ పీవీ నరసింహం సారధ్యంలో నాయకులు ప్రచారం చేపట్టారు. సాయినగర్, శిడగం వీధి, ప్రియా గార్డెన్స్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, కూడమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచకర్ల శ్రీనివాస్, బంటుబిల్లి మహేష్, సతివాడ శంకరరావు, గుసిడి అవినాష్, రౌతు రాంబాబు, రాజనాల సత్యారావు, ఎంకే గోపాల్, బీజేపీ నాయకులు అప్పలనాయుడు, కె. రామకృష్ణ, జనసేన వార్డు అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో చురుగ్గా ఏర్పాట్లు

ఆనందపురం, మే 11 : మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 57 కేంద్రాల్లో 50,582 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించినట్టు తహసీల్దార్ హేమంత్‌కుమార్ తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 800 ఓటర్లు దాటిన కేంద్రంలో ఆరుగురు, 800లోపు ఓటర్లు ఉన్న చోట ఐదు మంది సిబ్బందిని నియమిస్తున్నట్టు చెప్పారు.

ఎండాడ : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు బూత్‌లు, వరహగిరినగర్ సచివాలయంలో ఒక బూత్, గొల్లల ఎండాడ పాఠశాలలో మూడు, ఎండాడ ఎస్సీ కాలనీ సామాజిక భవనంలో రెండు బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. మరో రెండు బూత్‌లను ఓటర్ల రద్దీ మేరకు వినియోగించనున్నారు. బూత్‌కి సరాసరి 1200 మంది ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఆయా కేంద్రాల వద్ద శనివారం పారిశుధ్యం పనులు చేపట్టి, పరసరాలను శుభ్రం చేశారు.

ఆరిలోవ : తూర్పు పరిధిలోని 9,10,11,12,13 వార్డుల్లో 92 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 13వ వార్డులో 21, 12వ వార్డులో 18, 11వ వార్డులో 22, 10వ వార్డులో 16, 9వ వార్డులో 16 బూత్‌లు ఏర్పాటు చేశారు. ఆయా బూత్‌ల్లో ఇప్పటికే అన్ని సదుపాయాలు కల్పించారు.

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గానికి సంబంధించి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ భవనంలో రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం ఆ కేంద్రం నుంచే పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్‌ను తీసుకువెళ్లనున్నట్టు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 359 బూత్‌లు ఉండగా 390 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఏపీవోలను నియమించారు. ఒక్కొ బూత్‌కు ఒక పీవో, ఏపీవో, నలుగురు ఓపీవోలు, ఒక బీఎల్వో, ఒక మైక్రో అబ్జర్వర్, మెడికల్, పోలీసు సిబ్బంది ఉంటారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ సిబ్బంది రిసెప్షన్ సెంటర్ వద్ద రిపోర్టు చేయాలి.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ముత్తంశెట్టి

మధురవాడ, మే 11 : భీమిలి నియోజకవర్గానికి ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. శనివారం ఆయన మధురవాడ పరిసర ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించానని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. మళ్లీ వైసీపీకి ఓటు వేయాల న్నారు. సోమవారం జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మధురవాడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముత్తంశెట్టి



భీమిలిలో ప్రచార సభలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

భీమునిపట్నం : వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టికి మద్దతుగా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ గంటస్తంభం, బోయవీధి, నూకాలమ్మ వీధి, ఎగువపేట, నేరేళ్లవలస కాలనీ, గొల్లవీధి, శ్రీకృష్ణ జంక్షన్, కాలేజీ రోడ్, కృష్ణాకాలనీ, గొల్లలపాలెం, చిన్నబజారు, బ్యాంక్ కాలనీ మీదుగా తగరపువలస వరకు జరిగింది. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక, 1,2,3వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జిలు పైలపల్లి షణ్ముఖరావు, ఎస్. కరుణాకర్‌రెడ్డి, అక్కరమాని రామునాయుడు, నాయకులు అల్లిపిల్లి నర్సింగరావు,గుండాను మధునాయుడు, బూర నాగరాజు, గొరపల్లి సన్యాసిరావు, కదిరి ఎల్లాజి, కోండ్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, వాసుపల్లి కొండబాబు, ముక్కి కృష్ణ, పాల్గొన్నారు.

మద్దిలో వైసీపీ నాయకుల ర్యాలీ

పద్మనాభం(రూరల్) : మద్దిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేశారు. మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఎంపీపీ రాంబాబు,సర్పంచ్ సన్యాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లోమహిళా ఉద్యోగులతో కలిసి విక్టరీ సింబల్ చూపిస్తున్న శ్రీభరత్

అభివృద్ధి, సంక్షేమమే అజెండా

- కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్
- వెలగపూడితో కలిసి ఎంవీపీ కాలనీలో భారీ ఎత్తున ర్యాలీ
- నినాదాలతో హోరెత్తిన జాలారిపేట



ర్యాలీలో పాల్గొన్న శ్రీభరత్, వెలగపూడి రామకృష్ణబాబు



కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తున్న వెలగపూడి

ఎంవీపీ కాలనీ, మే 11 : ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రధాన అజెండా అని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. శనివారం ఆయన తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి ఎంవీపీ కాలనీ, అప్పుఘర్, జాలారిపేట ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలంటే చంద్రబాబు పాలనతోనే సాధ్యమని చెప్పారు. అధికారంలో లేకపోయినా టీడీపీ మత్స్యకారులతోనే ఉందని, మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూనే ఉందని గుర్తు చేశారు. ఎంపీగా ఒక్క ప్రాజెక్టు కూడా తేలేని వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా నిలబడి గెలిపించమని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరూ ఓటు వేసి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

కూటమిని గెలిపించాలి

జగదాంబ కూడలి : యువత భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పిలుపునిచ్చారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో సేల్స్ గర్ల్స్ సిబ్బందిని కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు వివరించారు. కాగా సినీ నటుడు అంబటి శ్రీను సేల్స్ గర్ల్స్ సిబ్బందితో కలిసి సందడి చేశారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం సహకారంతో ప్రచారం జరిగింది.



ప్రచారంలో పాల్గొన్న శరత్, నాగజ్యోతి

ఎంవీవీని గెలిపించండి'

ముళ్లపూడి నాగజ్యోతి

ఎంవీపీ కాలనీ, మే 11 : విశాఖను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లగలిగే సత్తా ఉన్న తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన సతీమణి నాగజ్యోతి, కుమారుడు శరత్ కోరారు. శనివారం వారు ఎంవీపీ కాలనీ, అప్పుఘర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, నియోజకవర్గం అభివృద్ధికి పట్టుదలగా ఉన్న ఎంవీవీని గెలిపించాలని కోరారు. మార్పు కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, వార్డు ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

వెలగపూడికి యాదవ సంఘం మద్దతు

- వైసీపీని ఓడించాలని ఏకగ్రీవంగా తీర్మానం



యాదవ సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్న వెలగపూడి

మద్దిలపాలెం, మే 11 : జిల్లాలో అత్యధికంగా ఓటర్లున్న యాదవులకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వైసీపీ మోసం చేసిందని, ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి యాదవుల సత్తా చూపాలని జిల్లా యాదవ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సవేరా ఫంక్షన్ హాల్లో ఆ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది.ఈసందర్భంగా జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు యాదవులకు ఒక సీటు కేటాయించేవారని, విశాఖ నుంచి అసెంబ్లీలో యాదవులకు ప్రాధాన్యత లేకుండా చేయడానికే వైసీపీ ఒక్క సీటు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కూటమి యాదవులకు అధిక ప్రాధాన్యత కల్పించి గాజువాక, దక్షిణ సీట్లు కేటాయించారని, యాదవులకు పెద్ద పీట వేసిన ఆ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత యాదవులపై ఉందని చెప్పారు. కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ వైసీపీ యాదవులను చిన్నచూపు చూస్తోందన్నారు. గతంలో తనపై పోటీ చేసిన వంశీకృష్ణ, అక్కరమాని విజయనిర్మలకు కాదని డబ్బు సంచులతో వచ్చిన ఎంవీవీ సత్యనారాయణకు సీటు ఇచ్చిందన్నారు. యాదవులను చులకనగా చూసిన జగన్‌కు, ఎంవీవీ సీటు చింపి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చాక యాదవులకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. యాదవ సంక్షేమ సంఘానికి భవనం నిర్మిస్తానని చెప్పారు. వీఎంఆర్డీఏ మాజీ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ యాదవులంతా వెలగపూడికి ఓటేసి 80 వేల మెజారిటీతో గెలిపించాలన్నారు. సమావేశంలో ఆ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బొట్టా వెంకటరమణ, రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు కోడిబోయిన బాబ్జి, నాయకులు పల్లా ఉమారాణి, అప్పలనారాయణ, నక్క సావిత్రి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్ : కూటమి అభ్యర్థులు శ్రీభరత్, వెలగపూడి రామకృష్ణబాబును గెలిపించాలని కోరుతూ 9వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కాటూరి వీర్రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు నమూనా ఈవీఎంలతో ఇంటింటికి వెళ్లి అభ్యర్థుల నెంబర్లు, గుర్తును వివరించారు.


స్టార్టప్ విలేజ్

ప్రముఖ కంపెనీలన్నీ పరార్
చెప్పిందేదీ చేయలేదు... అదే జగన్ మార్క్!
- కోర్టు ఆదేశించినా రాయితీలు ఇవ్వని వైసీపీ సర్కార్



ఐటీ నో ప్రయారిటీ...!


మిలీనియం టవర్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాసులే కనిపిస్తారు. హైదరాబాద్, బెంగళూరుల్లోనూ ఆంధ్రుల హవానే అధికం. కానీ రాష్ట్రంలో ఐటీ పరిస్థితి మాత్రం దారుణం. జగన్ ప్రభుత్వానికి ఇది ప్రయారిటీ లేని రంగం. నోటితో మాటలు చెప్పడమే తప్ప... చేతితో రూపాయి ఇచ్చింది లేదు. వైసీపీ అధికారంలోకి రాక ముందు విశాఖలో ఐటీ ఉజ్వలంగా ఉండేది. టీడీపీ ప్రభుత్వం పెట్టిన పాలసీ ప్రోత్సాహకరంగా ఉండడంతో ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ కంపెనీలు ఏర్పాటుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ పాలసీని పక్కనపెట్టి, రాయితీలు ఇవ్వకపోవడంతో ఐటీ రంగం తిరోగమనం పట్టింది.

నవ్యాంధ్రప్రదేశ్‌లో సిలికాన్ ఆఫ్ ఆంధ్రాగా పేరొందిన విశాఖపట్నం ఇప్పుడు వెలవెలబోతోంది. ప్రముఖ కంపెనీలన్నీ పారిపోయాయి. అమెరికా సంస్థ కాండిలిటిస్ దుకాణం మూసేసింది. హెచ్ఎస్‌బీఎస్ దండం పెట్టేసింది. మానవ వనరుల్ని అందించే ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఎడెక్కో కూడా చెక్కేసింది. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ముఖం చాటేసింది. ఫిన్‌టెక్ సిటీలో పేటీఎం పారిపోయింది. ఈ దుస్థితికి కారణం ఏమిటని ఎవరిని ప్రశ్నించినా జగన్ సర్కారే కారణమని ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ఐటీ రంగానికి సరైన పాలసీ లేదు. ప్రోత్సాహకాలు లేవు. ఎకో సిస్టమ్ లేదు. అదే శాపంగా పరిణమించింది.

ఐటీ పార్కులో భవనాలన్నీ ఖాళీ

రుషికొండ (మధురవాడ)లో మూడు కొండలపై 2005లో ఐటీ పార్కు ఏర్పాటుచేశారు. హిల్ నంబరు-1లో మిరాకిల్, ఫినెక్స్ కంపెనీలు నడుస్తున్నాయి. హిల్ నంబరు 2లో సుమారు 21 కంపెనీలకు స్థలాలు ఇచ్చారు. అందులో ఎనిమిది కంపెనీలే పనిచేస్తున్నాయి. ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో పలు కంపెనీలు ఖాళీ చేసి వెళ్లిపోయాయి. చంద్రబాబు హయాంలో ఇదే కొండపై బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, నగదు రహిత లావాదేవీల అభివృద్ధికి 'ఫిన్‌టెక్ సిటీ' ఏర్పాటు చేశారు. ఇప్పుడు మూతపడింది. అందులో పేటీఎం వెళ్లిపోయింది. హిల్ నంబరు-3పై చంద్రబాబు హయాంలోనే సన్‌రైజ్ స్టార్టప్ విలేజ్ ప్రారంభించారు. ప్రోత్సహించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అందరినీ ఖాళీ చేయించి పంపించేసింది. నాలుగేళ్లు గోళ్లు గిల్లుకొని ఏడాది క్రితం నుంచి దానిని ముందుకు తోయడానికి యత్నిస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇక్కడ మిలీనియం టవర్-ఏ ప్రారంభించారు. ఎనిమిది అంతస్థుల భవనంలో నాలుగు అంతస్థుల్లో అంతర్జాతీయ కంపెనీ కాండ్యుయెంట్ ప్రారంభించారు. అదే ఆఖరు. ఆ తరువాత మరొక కంపెనీ రాలేదు. పై నాలుగు అంతస్థులు కూడా తమకు అద్దెకు ఇవ్వాలని కాండ్యుయెంట్ కోరుతున్నా ఇవ్వకుండా ఐదేళ్లుగా ఖాళీగా ఉంచారు. అది కూడా ఇస్తే మరో 500 మందికి ఉద్యోగాలు వచ్చి ఉండేవి. ఏడాది క్రితమే మిలీనియం టవర్-బి పూర్తయింది. అందులో మరో ఎనిమిది అంతస్థులు ఉన్నాయి. ఒక్కరికి కూడా దానిని కేటాయించలేదు. పరిపాలనా రాజధాని ఏర్పాటు చేస్తే ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఖాళీగా ఉంచారు.

హైకోర్టు ఆదేశించినా...

వైసీపీ ప్రభుత్వం ఐటీ కంపెనీలకు రూపాయి రాయితీ ఇవ్వలేదు. సుమారు రూ.100 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. తొలి విడతగా రూ.22 కోట్లు ఇస్తామని చెప్పి మూడేళ్లయింది. ఇక్కడి నాయకుడే ఐటీ మంత్రి అయినా ఇప్పించలేకపోయారు. కడుపు మండిన ఓ సంస్థ హైకోర్టులో రాయితీ కోసం కేసు వేయగా వెంటనే ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. దీనిపై కోర్టు ధిక్కారం కేసు వేసినా స్పందన శూన్యం.


హెచ్‌ఎస్‌బీసీ

కేంద్ర పథకాలతో విస్తరణ...రాష్ట్రం సోకు

కేంద్ర ప్రభుత్వం బీపీఓ సంస్థలకు ఎస్‌టీపీఐ ద్వారా మంచి ప్రోత్సాహకాలు ఇస్తోంది. వాటిని విశాఖలోని పాత్ర, డబ్ల్యుఎస్ఎస్ సంస్థలు ఉపయోగించుకొని విస్తరణకు వెళ్లాయి. చెరో రెండు వేల మందికి ఉపాధి కల్పించాయి. ఆ క్రెడిట్ తమ ఖాతాలో వేసుకొని ఐటీని ఉద్ధరిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ మంత్రి ప్రచారం చేసుకున్నారు.

కాపులుప్పాడలో గబ్బు పట్టిన ఐటీ లేఅవుట్

టీడీపీ ప్రభుత్వంలో లోకేశ్ ఐటీ శాఖా మంత్రిగా ఉండగా కాపులుప్పాడలో కొండపై రూ.70 కోట్లతో 250 ఎకరాల్లో ఐటీ లేఅవుట్ ఏర్పాటుచేశారు. అందులో 77 ఎకరాలు ఐటీ కంపెనీల కోసం రిజర్వు చేశారు. వైసీపీ ప్రభుత్వం ఆ లేఅవుట్‌లో కనీసం గజం స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదు. ఖాళీగా ఉంచేసింది. ఇక్కడ ఇంత స్థలం ఉంచుకొని కొత్తగా భోగాపురంలో 90 ఎకరాల్లో ఐటీ పార్కు పెడుతున్నామని, అక్కడకు రావాలని కోరుతోంది. ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి ఐటీ ప్రతినిధులు విస్తుపోతున్నారు.

సాయం అందించని పాలసీ

రాష్ట్రం నుంచి స్టార్టప్‌లు పారిపోయాయని ఆలస్యంగా గుర్తించిన ప్రభుత్వం రెండేళ్ల క్రితం ప్రకటించిన ఐటీ పాలసీలో 'యాక్సిలరేట్ స్టార్టప్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎసాప్)' పేరుతో కొత్త పథకం తీసుకువచ్చింది. వెంచర్ కేపిటలిస్టులతో రూ.100 కోట్లతో మూలధనం పెట్టిస్తామని ప్రకటించింది. ప్రైవేటు సంస్థలు, యూనివర్సిటీలను అనుసంధానం చేస్తామని కూడా చెప్పింది. కానీ ఆచరణలోకి చూపలేదు. ఒక్క కొత్త స్టార్టప్‌ను ఏర్పాటుచేయలేదు. బయట స్టార్టప్‌లను తీసుకువచ్చి వారితో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ నింపేశారు.

స్థానిక కంపెనీలకు దక్కని ప్రాజెక్టులు

రాష్ట్రంలో ఐటీ కంపెనీలను ప్రోత్సహించాలనేది ఉద్దేశంతో 'ప్రిఫరెన్సియల్ మార్కెట్ యాక్సెస్ (పీఎంఏ)' స్కీమ్ ఒకటి గత ప్రభుత్వం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రభుత్వానికి సంబంధించిన ఐటీ పని ఏదైనా స్థానిక కంపెనీలకు ఇవ్వాలి. వీరు చేయలేని భారీ ప్రాజెక్టులు ఏమైనా ఉంటే వాటిని ఇతర ప్రాంతాల్లోని వారికి ఇచ్చుకోవచ్చు. దీని కోసం ఒక పోర్టల్ పెట్టి ఐటీ కంపెనీల పేర్లను కూడా నమోదు చేసుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక సుమారు 50కి పైగా ఐటీ సాఫ్ట్‌వేర్లు తీసుకొన్నారు. ఇసుక అమ్మకాలకు ఒక వెబ్‌సైట్ పెట్టారు. వార్డు వలంటీర్ల కోసం సాఫ్ట్‌వేర్ తీసుకున్నారు. పౌర సరఫరాల శాఖలో రేషన్ పంపిణీ కోసం, నెల నెలా మొదటి వారంలోనే పింఛన్ల పంపిణీ, ఇసుక అమ్మకాలు, మద్యం దుకాణాల నిర్వహణ...ఇలా అనేక శాఖల్లో ఐటీ అవసరాల కోసం సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు తీసుకున్నారు. ఈ పనుల కోసం ఎక్కడా ప్రకటనలు ఇవ్వలేదు. టెండర్లు ఆహ్వానించలేదు. పీఎంఏలో పేర్లు నమోదు చేసుకున్న వారికి సమాచారం లేదు. నచ్చిన వారికి ఆ పనులు అప్పగించుకున్నారు. ఆపదలో ఉన్న మహిళల కోసం ప్రభుత్వం పెట్టిన 'దిశ' యాప్‌ను భువనేశ్వర్‌లో ఉన్న కంపెనీకి అప్పగించారు.

కేంద్రం ప్రాజెక్టుకు నిధులు లేవు

స్టీల్‌ప్లాంటులో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఆన్ ఇండస్ట్రీ 4.0' పేరుతో ఓ ఐటీ కేంద్రాన్ని పెట్టారు. దీని వ్యయం రూ.20.32 కోట్లు కాగా, స్టీల్‌ప్లాంటు తొమ్మిది కోట్ల రూపాయలు సమకూర్చింది. కేంద్ర ఐటీ శాఖ రూ.8.32 కోట్లు అందించింది. ఎస్‌టీపీఐ కోటి రూపాయలు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2 కోట్లు ఇవ్వాల్సి ఉంది. రూపాయి కూడా ఇవ్వలేదు.

సెజ్ పేరు మార్చేశారు

విశాఖకు 20 కి.మీ. దూరంలో ఆనందపురం మండలంలో జాతీయ రహదారి పక్కనే గంభీరంలో 2009లో 51 ఎకరాల్లో ఐటీ సెజ్ ఏర్పాటుచేశారు. అందులో కొంత స్థలం ఐటీ కంపెనీలకు కేటాయించారు. ఆ తరువాత రద్దు చేశారు. ఇప్పుడు ఐటీ సెజ్ అని పేరు కూడా తీసేశారు.

డిజిటల్ లైబ్రరీలు ఎక్కడ?

ఆరు నెలల్లో అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేస్తామని ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఏడాదిన్నర క్రితం ప్రకటించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో మల్టీనేషనల్ కంపెనీలకు పనిచేస్తున్నవారు నేరుగా ఆ లైబ్రరీలకు వెళ్లి కో వర్కింగ్ కింద పనిచేసుకోవచ్చునన్నారు. ఇలా రాష్ట్రంలో 15 వేల డిజిటల్ లైబ్రరీలు వస్తాయని, వాటికి అవసరమైన నెట్‌వర్క్ కోసం రూ.250 కోట్ల నుంచి రూ.500 కోట్లు వెచ్చించబోతున్నామని చెప్పారు. ఆయన చేతుల మీదుగా ఒక్క డిజిటల్ లైబ్రరీ కూడా ప్రారంభించలేకపోయారు.

పెట్టుబడులపై తప్పుడు ప్రచారం

విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఐటీ, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి చేసుకున్న ఒప్పందాల్లో 85 శాతం పెట్టుబడులు వచ్చేశాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విభాగంలో 88 ఎంఓయూలు చేసుకొని రూ.44,963 కోట్లు పెట్టుబడులు తేవాలనేది లక్ష్యం. అందులో రూ.38,573 కోట్ల విలువైన పరిశ్రమలు వచ్చాయంటున్నారు. ఏ పరిశ్రమలు వచ్చాయో, ఎంతమందికి ఉపాధి కల్పించారో ఎక్కడా చెప్పడం లేదు. విశాఖలో అదానీ డేటా సెంటర్ పెట్టుబడి రూ.21,844 కోట్లు. దీనికి గత మే నెలలో శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకూ ఎటువంటి పనులు చేపట్టలేదు. అదానీ డేటా సెంటర్‌కు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భూమి కేటాయించింది. వైసీపీ అధికారంలోకి రాగానే రద్దు చేసి, తిరిగి మళ్లీ ఒప్పందం కుదుర్చుకుంది.

ఓటు ఇదిగో రూటు

ఎప్పటినుంచో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారిలో కూడా పోలింగ్ కేంద్రంలోకి అడుగుపెట్టే ముందు నుంచే పలు రకాల అనుమానాలు. లోపలకు వెళ్లి ఎవరిని కలవాలి?, ఎలా ఓటేయాలి?...అనే సందేహాలు. అటువంటిది మొదటిసారి ఓటు వేయడానికి వెళ్లేవారు, నిరక్షరాస్యుల గురించి చెప్పక్కర్లేదు. ఈ నేపథ్యంలో ఓటరు తన ఓటు ఏ విధంగా వినియోగించుకోవాలో అవగాహన కల్పించేందుకు అందిస్తున్న కథనం...



మీకు నచ్చిన అభ్యర్థి / గుర్తు ఎదురుగా కుడి వైపు కనిపిస్తున్న నీలం రంగు బటన్‌ను నొక్కితే ఓటు వేసినట్టే..

1 ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమకు ఇచ్చిన స్లిప్పులను తీసుకుని నిర్దేశిత పోలింగ్ కేంద్రాల్లోని బూత్‌ల వద్దకు వెళ్లాలి. ఏడు గంటల నుంచే బూత్‌లన్నీ సిద్ధంగా ఉంటాయి. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఓటు వేయవచ్చు. అయితే ఏజెన్సీ ప్రాంతంలో నాలుగు గంటలతో గడువు ముగుస్తుంది.


2 పోలింగ్ బూత్ బయట వుండే సెక్యూరిటీ అధికారి ఓటరు గుర్తింపు కార్డును చూసి బూత్‌లోకి అనుమతిస్తారు. ఓటరు తీసుకువచ్చిన గుర్తింపు కార్డు ఆధారంగా మొదటి పోలింగ్ ఆఫీసర్ (ఏపీవో) ఓటరు పేరును బయటకు వినపడేలా చదువుతారు. ఓటరు లిస్టులోని పేరు, ఫొటోను పరిశీలించి రౌండప్ చేసి ఓటేసేందుకు అనుమతిస్తారు.

3 అక్కడ రెండో పోలింగ్ అధికారి ఉంటారు. ఆయన తన దగ్గర ఉన్న సిరాకు, స్లిప్పుకు ఇన్‌చార్జ్‌గా ఉంటారు. తన దగ్గర వున్న లిస్టులో ఓటరు వివరాలు చూసి స్లిప్‌ను అందించి చూపుడు వేలికి సిరా గుర్తువేస్తారు. చివరగా ఓటరు వద్ద నుంచి సంతకాన్ని తీసుకుంటారు.

4 అక్కడ మూడు, నాలుగు పోలింగ్ అధికారులు ఉంటారు. మూడో పోలింగ్ ఆఫీసర్ ఓటరు వద్ద నుంచి ఓటరు స్లిప్పును తీసుకుని ఓటు వేసేందుకు లోపలకు పంపిస్తారు. మూడో పోలింగ్ అధికారి పార్లమెంట్ ఈవీఎం కంట్రోల్ యూనిట్‌కు ఇన్‌చార్జ్‌గా వుంటే, నాలుగో పోలింగ్ అధికారి అసెంబ్లీ ఈవీఎం కంట్రోల్ యూనిట్‌కు ఇన్‌చార్జిగా ఉంటారు. మొదట ఎంపీ అభ్యర్థికి (తెలుపు రంగు) ఓటేసేందుకు పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లినప్పుడు మూడో పోలింగ్ అధికారి పార్లమెంటు ఈవీఎం కంట్రోల్ యూనిట్‌ను ఆన్ చేస్తారు. ఆ తరువాత అసెంబ్లీ అభ్యర్థికి (గులాబీ రంగు) ఓటు వేసేందుకు వెళ్లినప్పుడు ఆ యూనిట్ ఇన్‌చార్జి తన వద్ద వున్న కంట్రోల్ యూనిట్‌ను ఆన్ చేసి ఓటేసేందుకు అనుగుణంగా సిద్ధం చేస్తారు.

5 పోలింగ్ కంపార్ట్‌మెంటులోకి వెళ్లేసరికి ప్రిసైడింగ్ ఆఫీసర్ మీ బ్యాలెట్‌ను సిద్ధంగా ఉంచుతారు. బ్యాలెట్ యూనిట్‌పైన మీకు నచ్చిన అభ్యర్థి పేరు, పార్టీకి సంబంధించిన గుర్తు ఎదురుగా నీలి రంగు (బ్లూ) బటన్ ఉంటుంది. దానిని గట్టిగా నొక్కాలి. వెంటనే బీప్ శబ్దం వస్తుంది. ఈ విధంగా చేసిన వెంటనే అభ్యర్థి పేరు, గుర్తు ఎదురుగా ఉండే రెడ్‌లైట్ వెలుగుతుంది. అసెంబ్లీ అభ్యర్థికి కూడా ఇదే విధంగా ఓటు వేయాల్సి ఉంటుంది. ఈవీఎం పక్కనే వీవీ ప్యాట్ అనే మరో పరికరం ఉంటుంది. ఓటు వేసిన వెంటనే దీనిని చూస్తే మనం అనుకున్న అభ్యర్థికి ఓటు పడిందో లేదో తెలుసుకోవచ్చు. ఈ బ్యాలెట్ స్లిప్ ఏడు సెకండ్లపాటు ఓటరు ఓటు వేసిన అభ్యర్థి గుర్తును చూపించి ఆ తరువాత కట్ అయ్యి ప్రింటర్ డ్రాప్ బాక్స్‌లో పడుతుంది. బీప్ అనే శబ్దం వినపడకపోయినా, వీవీ ప్యాట్‌లో కనిపించకపోయినా పోలింగ్ ఆఫీసర్‌ను అడగవచ్చు. ముందు పార్లమెంట్ అభ్యర్థికి, అనంతరం అసెంబ్లీ అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుంది. ఇక్కడితో ఓటు వేసే ప్రక్రియ ముగిసినట్టు.

సెల్‌ఫోన్‌ను అనుమతించరు



- పోలింగ్ బూత్‌లో వుండే ప్రిసైడింగ్ ఆఫీసర్ మొత్తం ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తుంటారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడడంతోపాటు మాక్ పోలింగ్ నిర్వహణ వంటి ప్రక్రియను ఈయన ఆధ్వర్యంలోనే పూర్తిచేస్తారు.
- ఓటు వేసేందుకు వచ్చే ఓటరు తన వద్ద స్లిప్పు లేకపోయినా పోలింగ్ కేంద్రానికి వచ్చి బయట వుండే బీఎల్‌వో దగ్గర స్లిప్పు తీసుకుని ఓటేయవచ్చు.
- ఓటు వేయడానికి అవసరమైన ఓటరు ఐడీ కార్డు తప్పనిసరి కాదు. మరో 11 రకాల గుర్తింపు కార్డులను తీసుకువచ్చి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఓటర్ ఐడీ కార్డు, స్మార్ట్ కార్డు, పాస్‌పోర్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్త్ ఇన్సురెన్స్ స్మార్ట్ కార్డు, సర్వీస్ ఐడెంటిటీ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, పాస్ బుక్, అధికా రిక గుర్తింపు కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డును తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.
- పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్, వాటర్ బాటిల్స్, ఇతర తినుబండారాలను అనుమతించరు. పోలింగ్ బూత్‌లోనే మంచి నీటి సదుపాయం కల్పిస్తారు.
- ప్రతి పార్టీ అభ్యర్థికి సంబంధించి ఏజెంట్‌లు పోలింగ్ బూత్‌లు అందుబాటులో ఉంటారు.

వివిధ రకాల ఓట్లకు అవకాశం

- పోలింగ్ కోసం వచ్చే ఓటర్లు తమ ఓటు లేకపోతే చాలెంజ్ ఓటు వేయడానికి అవకాశం ఉంది. జాబితాలో పేరుండి, లోపలికి వెళ్లినప్పుడు అధికారులు జాబితా చూసి అందులో ఓటు వేసినట్టు టిక్కు ఉంటే ఓటరు చాలెంజ్ ఓటు వేయవచ్చు.
- ఇందుకోసం రూ.2 చెల్లించి ఫారంపై సంతకం చేస్తే, అతనికి ప్రిసైడింగు అధికారి మళ్లీ కొత్త ఓటు ఇచ్చి వేయిస్తారు.
- ఓటరు వయసు గురించి అధికారులకు అనుమానం వస్తే తన వయసుకు సంబంధించిన ధ్రువీకరణ అందించాల్సి ఉంటుంది.

ఏయూకు రాజకీయ చెద!

ఐదేళ్లలో వర్సిటీ ఖ్యాతిని మంట గలిపిన వైసీపీ ప్రభుత్వం

- అడ్డగోలు నియామకాలు... అస్మదీయులకు పదవులు
- తప్పుడు నిర్ణయాలతో ఏయూ పరువును భ్రష్టుపట్టించిన పాలకులు

- వర్సిటీ కేంద్రంగా అధికార పార్టీ కార్యకలాపాలు
- వీసీ ఛాంబర్‌లోనే వైసీపీ ప్రముఖుల జన్మదినోత్సవాలు
- అధికార పార్టీ సేవలో తరించిన ఇతర అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పురాతన విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా పేరుగాంచిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వైసీపీ పాలనలో రాజకీయ చెద పట్టింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు వర్సిటీ ఖ్యాతిని మంటగలిపాయి. ముఖ్యంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఏయూలో జగన్, విజయసాయిరెడ్డి తదితరుల పుట్టినరోజు కార్యక్రమాల నిర్వహణతో వర్సిటీ రాజకీయ కేంద్రంగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వీసీకి శుభాకాంక్షలు తెలిపేందుకు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పోటీ పడ్డారు. ఈ తతంగం సుమారు మూడు నెలలు కొనసాగింది. నిత్యం వచ్చి, పోయే వైసీపీ నాయకులతో వర్సిటీ వైసీపీ కార్యాలయాన్ని తలపించేది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినా వీసీ కనీసం పట్టించుకోలేదు. ఆ తరువాత కూడా వైసీపీ నేతల రాకపోకలు కొనసాగాయి. దీంతో వీసీ చాంబర్ అధికార పార్టీ కార్యాలయంగా మారిందన్న విమర్శలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే వీసీ ప్రవర్తన కొనసాగింది. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరించిన వైఎస్ విజయలక్ష్మి, సీఎం జగన్మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి పుట్టినరోజు వేడుకలను వీసీ ఛాంబర్‌లో నిర్వహించేవారు. వర్సిటీలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. డీజే సౌండ్స్, బాణసంచా మోతలతో హోరెత్తించారు. గతంలో ఇలాంటి సంస్కృతి లేదని సీనియర్ ప్రొఫెసర్లు చెబుతున్నారు.

విద్యార్థులకు దూరంగా వీసీ

సాధారణంగా వీసీ విద్యార్థులకు అందుబాటులో ఉండి, వారి యోగక్షేమాలపై దృష్టి సారించాలి. సమస్యలను వివరించేందుకు అవకాశమివ్వాలి. వాటిని సత్వరం పరిష్కరించాలి.కానీ ప్రసాదరెడ్డి ఈ తరహా వ్యవహారాలకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. విద్యార్థులు వీసీని కలిసే అవకాశమే లేకుండా తన కార్యాలయం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేయించారు. సెక్యూరిటీ అనుమతి లేకుండా ఎవరూ లోనికి వెళ్లలేని స్థితి కల్పించారు. అంతేకాదు సమస్యలపై గత ఐదేళ్లలో విద్యార్థులు వీసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టే సాహసం కూడా చేయకుండా రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు.

అడ్డగోలు నియామకాలకు అడ్డా...

గడిచిన ఐదేళ్లలో విశ్వవిద్యాలయంలో అనేక అడ్డగోలు నియామకాలు జరిగాయి. అస్మదీయులైన వారికి ఉన్నత పదవులు కట్టబెట్టారన్న విమర్శలున్నాయి. గతంలో రిజిస్ట్రార్‌గా పనిచేసిన ప్రొఫెసర్ కృష్ణమోహన్‌కు నిబంధనలకు విరుద్ధంగా మూడుసార్లు పొడిగింపు ఇచ్చారు. తాజాగా ఆ పదవిని నిబంధనలకు విరుద్ధంగా మరొకరికి కట్టబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నియామకంపై విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాయి. అలాగే విశ్రాంత అధికారులకు కూడా వీసీ అడ్డగోలుగా పదవులు కట్టబెట్టారు. అనేక మంది మాజీలను కీలక పోస్టుల్లో కూర్చోబెట్టారు. అనుయాయులను గెస్ట్ ఫ్యాకల్టీలుగా, అడ్జంక్ట్ ప్రొఫెసర్లుగా నియమించారు. వర్సిటీలో వీరి సంఖ్య 30 వరకు ఉంటుందని చెబుతున్నారు. ఇక పీహెచ్‌డీ పట్టాల ప్రదానంపై ఓ సీనియర్ ప్రొఫెసర్ మీడియా ముఖంగా విమర్శలు చేయడం గమనార్హం.



అసాంఘిక ముద్ర..

వర్సిటీలోని నార్త్ క్యాంపస్ పరిధిలో సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో చిట్టడవిని తలపించేలా వేలాది వృక్షాలు ఉండేవి. వాటిని నిబంధనలకు విరుద్ధంగా, అటవీ శాఖ అనుమతి లేకుండా తొలగించారని పలువురు హైకోర్టును ఆశ్రయించారు. అంతేకాదు ఈ ప్రాంతంలో చెరువులు, ఇంకుడు గుంతలను కప్పేశారని కూడా విమర్శలున్నాయి. దీంతో అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ వందలాదిగా కుప్పపోసిన కండోమ్ ప్యాకెట్ల ఫొటోలు, వీడియోలను ఏయూ అధికారులు మీడియాకు విడుదల చేశారు. ఈ వ్యవహారం వర్సిటీ ప్రతిష్ఠను మరింతగా మంటగలిపింది.

కలకలం రేపిన గంజాయి

వర్సిటీ విద్యార్థుల వద్ద గంజాయి లభించడం, సెక్యూరిటీ సిబ్బందే గంజాయి విక్రయిదారులుగా వ్యవహరించడం కలకలం రేపాయి. రెండేళ్ల కిందట గంజాయి వ్యవహారంలో విద్యార్థులు కొట్లాటకు దిగి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తాజాగా మరికొందరు గంజాయితో దొరికారు. ఇవన్నీ వర్సిటీ సెక్యూరిటీ పనితీరును ప్రశ్నిస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం వీటిపై కఠినంగా ఉన్నామని చెబుతున్నా- క్షేత్రస్థాయిలో విరుద్ధమైన పరిస్థితులు ఉన్నాయి.

వైఎస్ విగ్రహం ఏర్పాటు

గతంలో ఏయూ క్యాంపస్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఏడాది కిందట పాత విగ్రహాన్ని తొలగించి మరో భారీ విగ్రహాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. దీనిపైనా విమర్శలు వచ్చాయి. విద్యా రంగ అభివృద్ధి కృషిచేసిన వారి విగ్రహాలను నెలకొల్పాల్సిన చోట...రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడమేమిటన్న ప్రశ్నలు వర్సిటీ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి.

అధికార పార్టీ సేవలో వీసీ

వైస్ చాన్సలర్‌గా ప్రసాదరెడ్డి అధికార పార్టీకి తన పరిధికి మించి మేలు చేసే ప్రయత్నాలు సాగిస్తున్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయావకాశాలపై విద్యార్థులతోనే సర్వే చేయించి అధికార పార్టీ పెద్దలకు అందించారు. ఆ ఎన్నికల్లో కొంతమందికి టికెట్లు ఇప్పించారనే ప్రచారం కూడా ఉంది. తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఓ వార్డు కార్పొరేటర్‌కు అనుకూలంగా వీసీ ప్రచారంలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయించేందుకు ఏయూ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఓ హోటల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ వ్యవహారం బయటకు పొక్కడంతో వీసీ వెనుక నుంచి వెళ్లిపోయారు. తాజాగా సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీకి మేలు చేసేందుకు వీసీ తనదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఏదిఏమైనా ఐదేళ్లలో వైస్ చాన్సలర్‌గా రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న ప్రసాదరెడ్డి... వైసీపీ నాయకుని మాదిరిగా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.